epaper.aakshitha.com

www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

akshithanews akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 183 | గురువారం 29, ఫిబ్రవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8, + ట్యాబ్ 8 వెల : రూ.5.00

AKSHITHA TV

ప్రతిక్షణం... ప్రజాపక్షం








# మాస్టర్ ప్లాన్-2050

- అనుగుణంగా విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించాలి
- టెండర్లలో జరిగిన అవకతవకలపై విచారణ జరపాలి
- రేడియల్ రోడ్లు అభివృద్ధి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి
- బాధ్యులైన అధికారులపై క్రిమినల్ కేసులు
- అధికారులతో సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి

వివరాలు 2లో..





## ప్రజలందరి... దీవెనలతో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యా

- పదవులు, అధికారం శాశ్వతం కాదు..
- దరఖాస్తులో తప్పులు ఉంటే మళ్లీ అప్లై చేసుకోవచ్చు
- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు
- ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం
- ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటా
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

వివరాలు 2లో..



## కాళేశ్వరాన్ని రాజకీయంగా వాడుకుంటుండ్రు

- చిన్నచిన్న లోపాలుంటే సరిచేయాలి
- సీఎం సహనాన్ని కోల్పోయి ప్రతిపక్షాలపై దాడి
- సీఎం తీరు జుగుప్సకరంగా ఉంది..
- కెసిఆర్ తెలంగాణను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దారు..
- విషప్రచారాన్ని తిప్పికొట్టేందుకే మేడిగడ్డకు..
- రేవంత్‌రెడ్డి భాషమార్చుకోవాలి
- ఇద్దరు మహిళల నాయకత్వంలో పని చేస్తూ మగతనం గురించి మాట్లాడటమా?
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

వివరాలు 2లో..



## ఓట్ల కోసం మంగళసూత్రాలు అమ్ముకున్న... నువ్వా మాట్లాడేది..

మంత్రి పొన్నం ఫైర్..

వివరాలు 2లో..



## అక్రమ మైనింగ్ కేసులో.. అఖిలేష్ యాదవ్‌కు సీబీఐ సమన్లు

వార్త 2లో

## కవిత పిటీషన్‌పై విచారణను వాయిదా వేసిన సుప్రీంకోర్టు

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**


బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పిటిషన్‌పై విచారణను సుప్రీం కోర్టు మార్చి 13కు వాయిదా వేసింది. విచారణకు తగిన సమయం లేదంటూ మరో తేదీని కేటాయించింది. ఢిల్లీ మద్యం కేసులో ఈడీ ఇచ్చిన సమన్లను రద్దు చేయాలని కవిత సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తనపై ఈడీ చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని ఆ పిటిషన్‌లో కోరారు. అయి తే ఈ రోజు కోర్టు సమయం ముగియడంతో కవిత తరఫు న్యాయవాది కపిల్ సిబాల్ ప్రత్యేకంగా ఈ పిటిషన్‌ను ప్రస్తావించారు. త్వరగా విచారణ జరపాలని సర్వోన్నత న్యాయస్థానానికి విజ్ఞప్తి చేశారు. అయితే విచారణకు సమయం లేదంటూ మార్చి 13వ తేదీకి వాయిదా వేసింది.



## మోడీ బహిరంగ సభకు భారీ జన సమీకరణ

**ఆదిలాబాద్,అక్షిత ప్రతినిధి :**

ప్రధాని నరేంద్ర మోడీ మార్చి 4న ఆదిలాబాద్ లో జరిగే బహిరంగ సభ నేపథ్యంలో బీజేపీ శ్రేణులు భారీ ఏర్పాట్లలో నిమగ్నమయ్యాయి. తొలిసారిగా మోడీ జిల్లా కేంద్రానికి వస్తున్న నేపథ్యంలో ఆదిలాబాద్ నుండి బేల వరకు రూ.360 కోట్ల అంచనా వ్యయంతో అంతరాష్ట్ర రహదారి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. అంతేగాక రామగుండం థర్మల్ పవర్ యూనిట్ పనులకు వర్చువల్ ద్వారా ప్రధాని శ్రీకారం చుట్టనున్నారని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆంధ్రప్రభకు తెలిపారు. ఆదిలాబాద్ డైట్ మైదానంలో బహిరంగ సభ నిర్వహిస్తామని జన సమీకరణ ఏర్పాట్ల కోసం గురువారం ఆదిలాబాద్ లో సన్నాహక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ ఆదిలాబాద్ పర్యటన కమలం శ్రేణుల్లో జోష్ నింపనుంది.





## రాడిసన్ డ్రగ్స్ కేసు: విచారణకు హాజరు కాలేను: క్రిష్

రాడిసన్ హోటల్‌లో డ్రగ్స్ వ్యవహారంలో సినీ దర్శకుడు జాగర్లమూడి క్రిష్ బుధవారం విచారణకు హాజరుకాలేనని పోలీసులకు సమాచారం ఇచ్చారు. ప్రస్తుతం తాను ముంబైలో ఉన్నందున మరో రెండు రోజులు సమయం కావాలని కోరారు.

వార్త 2లో



## తెలంగాణ భాష క్లాసిక్ అందరికీ నేర్పించాలి గవర్నర్ తమిళి సై

తెలంగాణ భాష 'క్లాసిక్ భాష' అని తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. తెలంగాణ భాష మాట్లాడుతున్నప్పుడు చాలా ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. తెలుగు భాష, సంస్కృతి అంత టా వ్యాప్తి చెందాలన్నారు. రవీంద్ర భారతిలో నేడు జరిగిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 16వ స్నాతకోత్సవంలో గవర్నర్ పాల్గొన్నారు.

వార్త 2లో

## గల్ఫ్ జైలు నుంచి విడుదలైన బాధితులకు కేటీఆర్ పరామర్శ

**రాజన్న సిరిసిల్ల,అక్షిత ప్రతినిధి :**

ఓ హత్య కేసులో దుబాయ్‌లో 20 ఏండ్లుగా జైలు శిక్ష అనుభవిస్తున్న తెలంగాణ బిడ్డలు.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కృషితో ఒక్కొక్కరుగా ఇండ్లకు చేరుతున్న సంగతి తెలిసిందే. కొద్దిరోజుల క్రితమే ఇద్దరు ఇంటికి చేరగా, గత బుధవారం సిరిసిల్ల అర్బన్ మండలం పెద్దూరుకు చెందిన అన్నదమ్ములు శివరాత్రి మల్లేశం (48), శివరాత్రి రవి (45) సొంతూరికి చే రారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే కేటీఆర్ పెద్దూరు గ్రామానికి బుధవారం వెళ్లారు. మల్లేశం, రవిని పరామర్శించారు కేటీఆర్. కుటుంబ సభ్యులతో ముచ్చటించి, బాగోగులు అడిగి తెలుసుకున్నారు. కేటీఆర్ కుటుంబ సభ్యులందరినీ ఆప్యాయంగా పలుకరించడంతో వారు సంతోష పడ్డారు. గల్ఫ్ జైలు నుంచి విడుదల చేయించినందుకు కేటీఆర్‌కు మల్లేశం, రవితో పాటు వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక దన్యవాదా లు తెలిపారు. కేటీఆర్ సార్ సాయంతోనే తాము విడుదలయ్యామని మల్లేషం పేర్కొన్నారు. కేటీఆర్ సార్ దయతోనే వాళ్లను చూస్తున్నం. సార్‌కు రుణపడి ఉంటాం అని మల్లేశం తెలిపారు



# ప్రజలందరి దీవెనలతో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యా

పదవులు, అధికారం శాశ్వతం కాదు..

దరఖాస్తుల్లో తప్పులు ఉంటే మళ్లీ అప్లై చేసుకోవచ్చు

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు

ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం

ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటా

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం,అక్షిత ప్రతినిధి :

ప్రజలందరి దీవెనలతో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని, తాను ఈ స్థాయిలో ఉండటానికి కారణం పాలేరు ప్రజలు పెట్టిన భిక్షని.. పదవులు, అధికారం శాశ్వతంకాదని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. బుధవారం తిరుమలా యపాలెం మండలం, మాదిరిపురంలో ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల భవనం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. రాజకీయాల్లోకి వచ్చిన 11 నెలల్లోనే ఎంపీ అయ్యానని, పదవి ఉన్నా.. లేకపోయినా ప్రజలు తనను గుండెల్లో పెట్టుకుని చూసుకున్నారని అన్నారు. హాస్టల్ మాత్రమే ఉండి క్లాస్ రూమ్‌లు లేకపోవడంతో రూ. 5 కోట్లతో పాఠశాల ఏర్పాటు చేశామని, అధికారంలోకి వచ్చిన 80 రోజుల్లో ప్రభుత్వం ఏం చేస్తుందో మీరు చూస్తున్నారన్నారు. ఆరు గ్యారెంటీల్లో ఉచిత బస్సు పథకంలో ఇప్పటి వరకు 17 కోట్ల మంది మహిళలు ప్రయాణం చేశారన్నారు. మరో రెండు పథాకలు అమలు చేస్తున్నామని, 200 యూనిట్‌ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో మాట ఇస్తే ఎంత కష్టం అయినా ఈ ప్రభుత్వం నెరవేరుస్తుందని, ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తులో తప్పులు ఉంటే మళ్లీ అప్లై చేసుకోవచ్చునని మంత్రి పొంగులేటి అన్నారు. రూ. 500 లకే గ్యాస్ ఇస్తున్నామని, అర్హులైన వారందరికీ ఇస్తామని స్పష్టం చేశారు. ధరణి పేరుతో గత ప్రభుత్వంలో వేలాది ఎకరాలు కబ్జా చేశారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో ధరణిలో ఇచ్చిన అప్లికేషన్‌లు వెనక్కి పంపించారన్నారు. ధరణిలో వచ్చిన రెండు లక్షల నలబై ఐదు వేల అప్లికేషన్‌లను పరిష్కరిస్తామని, తెల్ల రేషన్ కార్డులను త్వరలోనే ఇస్తామని మంత్రి చెప్పారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్ళు ఇస్తామని చెప్పి వందల్లో మాత్రమే కేసీఆర్ ఇచ్చారని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు, మహిళలకు రూ. 2500 త్వరలోనే ఇస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. మొన్నటి వరకు అధికారంలో ఉన్నవారు రూ. 7 లక్షల కోట్ల అప్పులు చేసారని, గత పాలకులు ప్రాజెక్టులను చిత్త శుద్ధితో కట్టామని చెపుతున్నారు తప్ప చేసిన తప్పులు ఒప్పుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. గత ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన నష్టాన్ని సరిదిద్దే పనిలో ఉన్నామ ని, ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

# ఓట్ల కోసం మంగళ సూత్రాలు అమ్ముకున్న నువ్వా మాట్లాడేది.. మంత్రి పొన్నం ఫైర్..

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తెలంగాణలో రాజకీయం మరింత రసవత్తరంగా మారుతోంది. ముఖ్యంగా.. కాంగ్రెస్, బీజేపీ నేతల మధ్య మాటలు తూటాల్లా పేలుతున్నాయి. ఎంపీ బండి సంజయ్‌చేపట్టిన ప్రజాహిత పాదయాత్ర హుస్నాబా ద్‌లో తీవ్ర ఉద్రిక్తతకు దారి తీస్తోంది. పాదయాత్రలో భాగంగా బండి సంజయ్ చేసిన కామెంట్స్ తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. ఆయన చేసిన కామెంట్స్‌పై తాజాగా మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. ఎన్నికల్లో ఓట్ల కోసం భార్య మంగళ సూత్రాలను అమ్ముకున్న వ్యక్తివి నువ్వు మాట్లాడుతున్నావా? అంటూ బండి సంజయ్‌పై మంత్రి పొన్నం ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నేను హిందువును.. మాంసం తినను.. రాముని జన్మభూమి ఎక్కడ అని నేను అనలేదు. అలా అంటే సజీవ దహనానికి నేను సిద్ధం. అమ్మ ప్రస్తావన తీసుకువచ్చింది ఎవరు? హుస్నాబాద్‌లో అంబేడ్కర్ విగ్రహం వద్ద మా అమ్మ ఆత్మఘోషిస్తుందని అన్న వెదవ ఎవడు? మళ్ళీ మా అమ్మ కాళ్ళు మొక్కుతా అంటున్నవా? బండి సంజయ్.. ఎప్పుడైనా కుటుంబ సభ్యుల గురించి మాట్లాడుకున్నామా? ఎన్నికల్లో ఓట్ల కోసం భార్య మంగళ సూత్రాలు అమ్ముకున్న నీవు ఇలా మాట్లాడుతావా? ఎంపీగా గెలిస్తే నన్ను రాజీనామా చేస్తావా అంటావా? సిగ్గు ఉందా నీకు? గంగుల కమలాకర్, నువ్వు కుమ్మక్కు అయ్యారు' అని తీవ్ర స్వరంతో, ఘాటైన వ్యాఖ్యలతో బండి సంజయ్‌పై నిప్పులు చెరిగారు మంత్రి పొన్నం ప్రభాకర్.

# రాడిసన్ డ్రగ్స్ కేసు: విచారణకు హాజరు కాలేను: క్రిష్

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

రాడిసన్ హోటల్‌లో డ్రగ్స్ వ్యవహారంలో సినీ దర్శకుడు జాగర్లమూడి క్రిష్ బుధవారం విచారణకు హాజరుకాలేనని పోలీసులకు సమాచారం ఇచ్చారు. ప్రస్తుతం తాను ముంబైలో ఉన్నందున మరో రెండు రోజులు సమయం కావాలని కోరారు. శుక్రవారం వ్యక్తిగతంగా విచారణకు హాజరవుతానని తెలిపారు. కాగా ఇప్పటికే డ్రగ్స్ సప్లై చేసిన సయ్యద్ అబ్బాస్ అలీని పోలీసులు అరెస్టు చేశారు. సయ్యద్ అబ్బాస్ అలీ ఫోన్లో ప్రముఖుల చిట్టా ఉంది. ఈ డ్రగ్ కేసులో సయ్యద్‌తో పలువురు చాటింగ్ చేశారు. గతంలో సయ్యద్ రాడిసన్ హోటల్లో ఉద్యోగిగా పనిచేశారు. డ్రగ్ పార్టీలో పరారీలో ఉన్న ఇద్దరు యువతులు నటి లిషి, శ్వేత కోసం పోలీసులు గాలిస్తున్నారు. కాగా రాడిసన్ హోటల్‌లో డ్రగ్స్ వ్యవహారంలో ప్రధాన నిందితుడు వివేకానంద వాంగ్మూలం మేరకు.. పోలీసులు క్రిష్ పేరును ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. ఈ నేపథ్యంలో దర్యాప్తు అధికారులు మంగళవారం క్రిష్‌తో ఫోన్‌లో మాట్లాడారు. విచారణకు హాజరవ్వాలని, ఈ కేసు దర్యాప్తునకు సహకరించాలని కోరారు. అయితే.. తాను బయట ఉన్నానని, బుధవారం విచారణకు వస్తానని పోలీసులతో అన్నారు. అయితే ముంబైలో ఉన్న నేపథ్యంలో మరో రెండు రోజులు సమయం కావాలని క్రిష్ కోరారు. క్రిష్‌తోపాటు.. లిషి గణేశ్ పేర్లు వెలుగులోకి రావడంతో.. తాజా ఘటన మరోసారి టాలీవుడ్‌ను ఉలిక్కిపడేలా చేసింది.

# అక్రమ మైనింగ్ కేసులో.. అఖిలేష్ యాదవ్‌కు సీబీఐ సమన్లు

లక్నో,అక్షిత ప్రతినిధి :

ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం, సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ కు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) బుధవారం సమన్లు ?జారీ చేసింది. అక్రమ మైనింగ్ కేసుకు సంబంధించిన విచారణ కోసం ఫిబ్రవరి 29న తమ కార్యాల యంలో హాజరు కావాలని ఆదేశించింది. అఖిలేష్ యాదవ్‌ను ఈ కేసులో సాక్షిగా సీబీఐ గురువారం ప్రశ్నించనున్నది. కాగా, ఉత్తరప్రదేశ్‌లోని ఏడు జిల్లాలైన షామ్లీ, కౌశాంబి, ఫతేపూర్, డియోరియా, సహరాన్‌పూర్, హమీర్‌పూర్, సిద్ధార్థనగర్‌లో అక్రమ మైనింగ్ కేసులు నమోదయ్యాయి. 2012-2016 మధ్య ప్రభుత్వ అధికారులు నియమాలు, నిబంధనలను ఉల్లంఘించి మైనింగ్ సైట్‌లను కొందరికి అక్రమంగా కేటాయించినట్లు సీబీఐ ఆరోపించి ంది. ఎన్‌జీటీ ఆదేశాలను ఉల్లంఘించి మైనింగ్ హక్కులు ఇచ్చినట్లు అభియోగాలు మోపింది. 2012- 2013 జూన్ మధ్య మైనింగ్ శాఖ నిర్వహించిన అఖిలేష్ యాదవ్‌ను సాక్షిగా విచారణకు రావాల ంటూ సీబీఐ సమన్లు జారీ చేసింది.

# కాళేశ్వరాన్ని రాజకీయంగా వాడుకుంటుండ్రు

చిన్నచిన్న లోపాలుంటే సరిచేయాలి

సిఎం సహనాన్ని కోల్పోయి

ప్రతిపక్షాలపై దాడి

సిఎం తీరు జుగుప్సకరంగా ఉంది..

కెసిఆర్ తెలంగాణను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దారు..

విషప్రచారాన్ని తిప్పికొట్టేందుకే మేడిగడ్డకు..

రేవంత్‌రెడ్డి భాషమార్చుకోవాలి

ఇద్దరు మహిళల నాయకత్వంలో పని చేస్తూ మగతనం గురించి మాట్లాడటమా?

ఎమ్మెల్యే కడియం శ్రీహరి



హనుమకొండ,

సీఎం రేవంత్ రెడ్డిపై స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్ అయ్యాక భాష మార్చుకుంటాడని అనుకున్నా. కానీ రోజు రోజుకు సహనాన్ని కోల్పోయి ప్రతిపక్షంపై దాడి చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం హనుమ కొండలో ఆయన మీడియా సమావేశాంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలపై మాట్లాడుతున్న వారిపై దాడులు చేయడాన్ని ఖండిస్తున్నామని చెప్పారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయాల్సిన సీఎం రేవంత్ రెడ్డి తీరు జుగుప్సాకరంగా ఉందని మండిపడ్డారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ కొత్త రాష్ట్రమైన తెలంగాణను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దారు. కేంద్ర ప్రభుత్వం, అంతర్జాతీయ సంస్థల మెప్పుపొందారని గుర్తు చేశారు. తెలంగాణ అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపారని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టును రాజకీయం కోసమే వాడుకుంటుందని విమర్శించారు. చిన్న చిన్న లోపాలు ఉంటే సరి చేసి రైతులకు నీళ్లందించాలి. ఏవైనా తప్పులు జరిగితే చర్యలు తీసు కోవాలని మేమే చెబుతున్నాం. అలాంటప్పుడు రాజకీయం చేయడమేంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పేరుకే జాతీయ పార్టీ కానీ అదో కుటుంబ పార్టీ అని ఆరోపించారు. రాజకీయాలకు మగతనానికి సంబంధం ఏంటి? సోనియా, ప్రియాంక ఇద్దరు మహిళల నాయకత్వంలో పనిచేస్తూ మగతనం గురించి మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు. మల్కాజ్‌గిరి సెగ్మెంట్‌లో ఒక్క సీటు ఎందుకు గెలుచుకోలేక పోయావని ప్రశ్నించారు. కాళేశ్వరంపై చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పికొట్టడానికే మేడిగడ్డకు బీఆర్ఎస్ వెళ్తోందన్నారు. రేవంత్ రెడ్డి ఒక రాష్ట్రానికి సీఎం అనే విషయం గ్రహించి భాష మార్చుకోవాలని హితవు పలికారు.

# తెలంగాణ భాష క్లాసిక్

అందరికీ నేర్పించాలి

గవర్నర్ తమిళి సై



హైదరాబాద్,

తెలంగాణ భాష 'క్లాసిక్ భాష' అని తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. తెలంగాణ భాష మాట్లాడుతున్నప్పుడు చాలా ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. తెలుగు భాష, సంస్కృతి అంత టా వ్యాప్తి చెందాలన్నారు. రవీంద్ర భారతిలో నేడు జరిగిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 16వ





స్నాతకోత్సవంలో గవర్నర్ పాల్గొన్నారు. పలు కోర్సుల్లో పీహెచ్‌డీ పూర్తి చేసిన వారికి పట్టాలు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలుగు భాషను ఇతర భాషలు మాట్లాడే ప్రజలందరికీ నేర్పించాలని పేర్కొన్నారు. ప్రగతి సాధించడానికి షార్ట్ కట్ ఏమీ ఉండదని, శ్రమనే ఆధారం అని చెప్పారు. 'స్నాతకోత్సవం అనేది పెద్ద పండుగ. సమాజానికి కొత్తదనాన్ని అందించడం మన బాధ్యత. మాతృభాష మన జీవితంతో ముడిపడి ఉంటుంది. తెలంగాణ భాష క్లాసిక్ భాష. మాట్లాడుతున్నప్పుడు ఆనందాన్ని కలిగిస్తుంది. ప్రపంచంలో అనేక దేశాల్లో ఎంతో మంది తెలుగు వాళ్లు ఉన్నారు. ఈ తెలుగు భాష, సంస్కృతి అంతటా వ్యాప్తి చెందాలి. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెప్పినట్టు ఎన్ఈపీ విద్యాలయాలు ప్రారంభించాలి. తెలుగులో మాట్లాడటం నాకు సంతోషంగా ఉంది. పొట్టి శ్రీరాములు యూనివర్సిటీలో ఇలాంటి పండుగ జరగడం ఎంతో ఆనందం, ఇది కన్నుల పండగగా ఉంది' అని తమిళిసై అన్నారు. 'మాతృభాష మన జీవితంలో అవసరం. తెలుగు మాట్లాడే వాళ్లు ప్రపంచ దేశాల్లో వివిధ రాష్ట్రాల్లో ఉన్నారు. తెలుగు భాషను ఇతర భాషలు మాట్లాడే ప్రజలందరికీ నేర్పించాలి. తక్కువ ఖర్చుతో తెలుగు భాష పుస్తకాలను ప్రచురించి.. సామాన్య ప్రజలు కొని చదివే విధంగా ఉండాలి. నా మాతృభాష తమిళ్. నేను మా సోదర భాష తెలుగు మాట్లాడడం ఎంతో సంతోషంగా ఉంది. ' అని గవర్నర్ చెప్పుకొచ్చారు.

# మాస్టర్ ప్లాన్-2050

అనుగుణంగా విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించాలి

టెండర్లలో జరిగిన అవకతవకలపై విచారణ జరపాలి

రేడియల్ రోడ్లు అభివృద్ధి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి

బాధ్యులైన అధికారులపై క్రిమినల్ కేసులు

అధికారులతో సమీక్షా సమావేశంలో సిఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :


తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సచివాలయంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్‌పై హెచ్ఎండీఏ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా.. ఔటర్ రింగ్ రోడ్డు లోపల వైపు ఉన్న ప్రాంతాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని, అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని సీఎం సూచించారు. రీజనల్ రింగ్ రోడ్డు పరిధి లోపల ఉన్న ప్రాంతాన్ని పరిధిలోకి తీసుకురావాలని చెప్పారు. అనుసంధానంగా.. రేడియల్ రోడ్స్ అభివృద్ధి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. మాస్టర్ ప్లాన్-2050కి అనుగుణంగా.. విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించాలని తెలిపారు.

ఛానల్ ఫాలో అవ్వండి

ఇదే సమయంలో.. ఔటర్ రింగ్ రోడ్డు టోల్ టెండర్లలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఈ విషయంలో ఎక్కువ ఆలస్యం చేయకుండా.. వీలైనంత వెంటనే పూర్తి వివరాలు సమర్పించాలని హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్ ఆమ్రపాలికి సూచించారు. సీబీఐ లేదా అదే స్థాయి దర్యాప్తు సంస్థకు రిపోర్ట్ ఇవ్వాలని సీఎం నిర్ణయించారు. బాధ్యులైన అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టాలని యోచిస్తున్నట్టు తెలిసింది.



తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా నియామకమైన సందర్భంగా సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి.



# మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన పరకాల ఏసీపీ

వరంగల్, అక్షిత బ్యూరో:

అనారోగ్యం బాధ పడుతూ నిన్న మరణించిన కానిస్టేబుల్ కొరివి లింగయ్య భౌతికాయాన్ని సందర్శించిన పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ నివాళ్ళు లు అర్పించి లింగయ్య కుటుంబానికి ఏసీపీ పదివేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు.



# నకిరేకల్ పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతా- ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రాబోయే రోజుల్లో నకిరేకల్ పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. అఖిలపక్షం నాయకులు అధికారులతో కలిసి మంగళవారం పట్టణంలోని ప్రధాన సెంటర్ లో నిర్మితమవుతున్న రింగ్ రోడ్డు, ఆస్పత్రి పక్కన ట్రాన్స్ఫార్మర్, మెయిన్ రోడ్డు నందు నిర్మాణంలో ఉన్న డ్రైనేజీలు, సాయిబాబా గుడి పక్కన డ్రైనేజీలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోవు తరాలకు పట్టణంలో ఎటువంటి ఇబ్బందులు జరగకుండా ఉండేలా ఏర్పాటు చేస్తామన్నారు. ప్రధాన సెంటర్ లో రింగు వలన స్థానికులకు ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ప్రణాళికలు



చేస్తున్నామన్నారు. డ్రైనేజీల వల్ల సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు చేయాలని అధికారులకు సూచించారు. గత పాలకుల పట్టింపు లేని తనం వల్ల పట్టణంలో ప్రజలు ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వ్యాసారపు వెంకన్న, చౌగోని శ్రీనివాస్, పన్నాల శ్రీనివాసరెడ్డి, లింగాల వెంకన్న, పన్నాల రాఘవరెడ్డి, నాగులంచ వెంకటేశ్వర్లు, ఉప్పల రమేష్, గడ్డం స్వామి, బానోతు వెంకన్న, గాజుల సుకన్య, ఏసు పాదం, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రాలను సందర్శించిన సిపి





**వరంగల్, అక్షిత బ్యూరో:**

నేటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కావడంతో ఇంటర్ పరీక్షలు నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షలు నిర్వహిస్తున్న కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తుతో పాటు పరీక్షలు సజావుగా జరిగేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలపై పోలీస్ కమిషనర్ పర్యవేక్షంచారు. పరీక్షలను పురస్కరించుకొని పరీక్షలు జరుగుతున్న పరీక్షా కేంద్రాల పరిసరాలపై పోలీసులతో పాటు, ఇన్విజిలెటర్లు దృష్టి పెట్టాలని, సెక్షన్ 144 అమలు లో ఉన్నందున పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ప్రజలు గుంపులు ఉండకుండా జాగ్రత్త పడాలని అలాగే అనుమతులు లేకుండా సభలు సమావేశాలు నిర్వహించడం చేయరాదని, ముఖ్యం పరీక్షలు జరుగుతున్న సమయంలో పరీక్షా కేంద్రాల పరిసరాలలోని జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలని, ముఖ్యంగా సిసి కెమెరాల పనితీరుపై సంబందిత పరీక్షా కేంద్రం అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేశించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల కృష్ణ కాలనీ వరంగల్ ఇంటర్మీడియెట్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య.

## బి యన్ నగర్ డివిజన్ ప్రజల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలి.. మొద్దు లచ్చి రెడ్డి



**వనస్థలిపురం, అక్షిత ప్రతినిధి**

బుధవారం జి హెచ్ ఎంసి ప్రధాన కార్యాలయంలో జి హెచ్ ఎంసి కమిషనర్ రోనాల్డ్ రాస్ కి వినతి పత్రం అందజేసిన బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో రోడ్లు, డివిజన్ శివారు లో ఉన్న కాలనీలకు ,కరెంటు స్తంభాలు, వీధి దీపాలు, సంక్షేమ సంఘం భావనలు ఒకటొకటిగా ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని మరియు డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ కోరడం జరిగింది.

## అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్య...



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

లక్ష్యం కోసం కనే కలలు కమ్మనివే,కానీ చేరుకునే మార్గంలో ముల్లుంటాయి,భయపడి ఆగిపోతే జీవితం ఎడారి,దాటి వెళ్లగలిగేతే విద్యార్థి జీవితం పూలవనం అవుతుందని,కాబట్టి పరీక్షలు వ్రాసే విద్యార్థులు ఒత్తిడిని అధిగమించి తల్లిదండ్రుల ఆశయాలను,ఆలోచనలను గౌరవించి,విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులకు,కన్న ఊరికి మంచి పేరు వచ్చేవిధంగా ముందుకు సాగాలని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ కోరారు. బుధవారం రోజు అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన సైన్స్ ఫేర్ ను ప్రారంభించారు నాయకులు పట్వారీ శశిధర్ ఏరాటు చేసిన పరీక్ష పాడ్స్,స్టేషనరీని విద్యార్థులకు అందించారు.

# సైబర్ సిటీలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిచే సఫారీ కిడ్ ప్రీస్కూల్ ,డే కేర్ ప్రారంభం...

### సాంకేతిక నిపుణుల పిల్లలకు వరమన్న ఛైర్మన్ జితేంద్ర కర్సన్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**





ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ నడిబొడ్డున ఏర్పాటైన సఫారీ కిడ్ ప్రీ స్కూల్ , డే కేర్ ఈ సరికొత్త కేంద్రం దాని ప్రాముఖ్యతను గౌరవించి, అర్థం చేసుకునేవారికి అత్యంత నాణ్యతతో కూడిన బాల్య విద్యను అందించడంలో వారి నిబద్ధతకు నిదర్శనం. బాల్య విద్యలో అంతర్జాతీయ బ్రాండ్ అయిన సఫారీ కిడ్ ప్రీస్కూల్, డేకేర్ హైదరాబాద్‌లోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతంలో ఘనంగా ప్రారంభమైంది. భారతదేశంలోని టెక్‌పార్కులో సఫారీ కిడ్ వారి మొట్టమొదటి కేంద్రమిది. 2005లో సిలికాన్ వ్యాలీలో ప్రారంభమైన సఫారీ కిడ్ అమెరికా, కెనడా, ఇంకా భారతదేశం అంతటా 50 కి పైగా కేంద్రాలతో అంతర్జాతీయంగా పేరు సాధించింది. హైదరాబాద్ కేంద్రాన్ని తెలంగాణ శాసన సభ్యురాలు మామిడాల యశస్వినీరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యావేత్తలు, తల్లిదండ్రులు, పిల్లలు, సఫారీ కిడ్ గ్రూపు నాయకత్వ బృందం అంతా కలిసి ఒక చోట చేరి.. ఈ బ్రాండుకు ఒక కీలకమైన మైలురాయి వచ్చిన సందర్భాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంకా సఫారీ కిడ్ హైదరాబాద్ సెంటర్ ఫ్రాంచైజీ భాగస్వామి, టెక్ లీడర్ సాహితీరెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సఫారీ కిడ్ ఇండియా ఛైర్మన్ జితేంద్ర కర్సన్ మాట్లాడుతూ "హైదరాబాద్ లో మా కొత్త కేంద్రం ఇక్కడ మా ప్రయాణానికి నాంది పలికింది. ఈ నగరం మాకు అందించే పుష్కలమైన అవకాశాల గురించి మేము చాలా ఆశాజనకంగా ఉన్నాము. భారతదేశంలోనే అత్యధిక సంఖ్యలో సాంకేతిక నిపుణులు ఉన్న నగరాల్లో హైదరాబాద్ ఒకటని, మా పరిశోధన ఆధారిత, ప్రగతిశీల బోధనా విధానాన్ని వారు మెచ్చుకుంటారని మేము విశ్వసిస్తున్నాం" అని చెప్పారు. ఆయన మాటలు బ్రాండ్ పట్ల ఆయనకు ఉన్న దార్శనికతను, అపరిమితమైన సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తాయి అని వచ్చే విద్యా సంవత్సరం నాటికి దేశం అంతటా 10 అదనపు కేంద్రాలను ఏర్పాటు చేయాలనే సఫారీ కిడ్ ఇండియా వారి ప్రతిష్టాత్మక ప్రణాళికకు అనుగుణంగా ఈ విస్తరణ ఉంది. టెక్ పార్కులో ప్రీస్కూల్, డేకేర్ ను తెరవాలనే వ్యూహాత్మక నిర్ణయం వివేకవంతమైన తల్లిదండ్రులు, కార్పొరేట్లను ఆకర్షించడంలో వారి నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఇంకా, తమ ఉద్యోగులకు చైల్డ్ కేర్ ప్రయోజనాలను అందించాలనుకునే సంస్థలకు కార్పొరేట్ భాగస్వామ్యాలను కూడా సఫారీ కిడ్ అందిస్తుంది.సఫారీ కిడ్ వారి విద్యా తత్వశాస్త్రం మొత్తం పిల్లల విధానంపై దృష్టి పెడుతుంది. ఇది అనుభవపూర్వక, విస్తృతమైన, నాయకత్వ-కేంద్రీకృత, పిల్లల-కేంద్రీకృత పాఠ్య ప్రణాళిక. భవిష్యత్తుపై దృష్టి సారించిన పద్ధతులతో, భారత మార్కెట్లో నిరంతరం అభివృద్ధి చెందుతున్న అత్యంత అధునాతన, పరిశోధన-ఆధారిత బోధనను అందించడంలో అవి ముందంజలో ఉన్నాయి. పాఠశాల పాఠ్యప్రణాళికలో రోబోటిక్స్ ను తొలుత చేర్చారు. ఇంకా, యోగా, స్టీమ్, పలు భాషల అధ్యయనం, మరెన్నో సబ్జెక్టులను తమ రెగ్యులర్ ప్రీస్కూల్ సిలబస్ లో చేర్చారు.సఫారీ కిడ్ తన వ్యవస్థాపక లక్ష్యంలో స్థిరంగా ఉంది. ఇది పిల్లలకు అసాధారణమైన ప్రారంభ విద్యను అందిస్తుంది. ఇంకా.. ప్రపంచవ్యాప్తంగా ఆమోదం పొందిన పాఠ్యప్రణాళికల వ్యవస్థలో సమ్మిళితమయ్యే ఉజ్వల భవిష్యత్తు దిశగా ఒక మార్గాన్ని ఏర్పరుస్తుంది. ఈ దార్శనికత పట్ల నిబద్ధతే వారి నిరంతర ఎదుగుదలకు చోదక శక్తిగా ఉంద

**సఫారీ కిడ్ గురించి:**

సఫారీ కిడ్ పలు అవార్డులు గెలుచుకున్న ప్రీమియం ప్రీస్కూల్ బ్రాండ్. ఇది తన అధునాతన, పరిశోధన-ఆధారిత పాఠ్యప్రణాళిక, ప్రారంభ బాల్య విద్యను శ్రేష్ఠంగా అందించడంలో ప్రపంచవ్యాప్తంగా అద్భుతమైన ట్రాక్ రికార్డును సొంతం చేసుకుంది. ఈ కేంద్రాలలో అత్యాధునిక సౌకర్యాలు, ఇండోర్, అవుట్ డోర్ ప్లే ఏరియాలు, రీడింగ్ కార్నర్లు, పిల్లల మనస్సుల ఎదుగుదల, అభివృద్ధికి అనుకూలమైన గొప్ప వాతావరణాన్ని అందించడానికి సునిశితంగా రూపొందించిన గ్రీన్ స్పేస్ ఉన్నాయి అని తెలిపారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి అద్వర్యంలో జాతీయ విజ్ఞానశాస్త్ర దినోత్సవము

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



ఫిబ్రవరి 28 న జాతీయ విజ్ఞానశాస్త్ర (సైన్స్ డే) దినోత్సవాన్ని పురస్కరించుకుని. బి.ఎచ్.ఈ.ఎల్ టౌన్ షిప్ గల శేరిలింగంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలనందు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యవంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య వెంకటయ్య (భౌతికశాస్త్రం, కేంద్రీయ విశ్వవిద్యాలయం) విచ్చేసి భారతరత్న సర్ సి.వి రామన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహన కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ నిఖిత్ అంజూమ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి ఆచార్య వెంకటయ్య గారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సైన్స్ మన దైనందిన జీవితంలో కీలకపాత్ర పోషిస్తుంది. ఆధునిక ప్రపంచంలో సైన్స్ లేని జీవితాన్ని మనం ఊహించలేము. ఈ ప్రపంచాన్ని శాసిస్తున్నది, నడిపిస్తున్నది సేన్సే" అని అన్నారు. సైన్స్ ప్రజలకోసం, దేశ ప్రగతికోసం. ఈ సైన్స్ డే ప్రధాన ఉద్దేశ్యం రోజువారీ జీవితంలో సైన్స్ యొక్క ప్రాముఖ్యత మరియు దాని ఉపయోగాలను ప్రజలలో అవగాహన పెంచడం కోసం, మరియు సాంకేతిక విద్యా నైపుణ్యాల వృద్ధి, భవిష్యత్తులో సైన్స్ పరంగా సాధించవలసిన ప్రగతి విషయంలో విద్యార్థులను మరియు యువతను ప్రోత్సాహించడం కోసం 'జాతీయ సైన్స్ దినోత్సవా'న్ని ఫిబ్రవరి 28, 1987 నుండి ప్రతి సంవత్సరం ఒక నినాదంతో నిర్వహించుకుంటున్నాము. ఈ సంవత్సరం నినాదం 'వికసిత భారత్ కోసం దేశీయ సాంకేతిక పరిజ్ఞానాలు'. అనే నినాదంతో నిర్వహించుకుంటున్నాము. ఈ రోజునే నిర్వహిచుకోవడానికి ప్రధాన కారణం సర్ సీ. వీ. రామన్ గారి పరిశోధన అయిన 'పారదర్శకంగా ఉన్న ఘన, ద్రవ, వాయు పదార్థాల గుండా కాంతి కిరణం ప్రసరించి నప్పుడు అది తన స్వభావాన్ని మార్చుకుంటుంద'ని తన పరిశోధనను ఆవిష్కరించిన రోజు. ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం సీ.వీ.రామన్ పరిశోధనకు మెచ్చి నైట్ హుడ్ బిరుదుతో రామన్ ని గౌరవించింది. 1930లో రాయల్ స్వీడిష్ అకాడమీ భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి ప్రదానం చేసింది. భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి అందుకున్న తొలి భారతీయుడు సర్ సీ. వీ. రామన్ వీరు చిన్న నాటి నుండి విజ్ఞాన శాస్త్ర విషయాలపై ఆసక్తిని చూపేవారు. రామన్ గారి తండ్రి కూడా భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు కావడంచేత మరింత కుతూహలాన్ని పెంచుకున్నారు. రామన్ 12వ యేట మెట్రిక్యులేషన్ పాసై, భౌతికశాస్త్రంలో గోల్డ్ మెడల్ సాధించారు. ఆ తరువాత మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసి భౌతికశాస్త్రంలో గోల్డ్ మెడల్ సాధించిన మొదటి వ్యక్తిగా నిలిచాడు అని అన్నారు. ఇంకా తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ......" లిభారత స్వాతంత్ర్యానంతరం భారత ప్రభుత్వం 1954లో మనదేశంలో అత్యున్నత పురస్కారమైన భారతరత్న తో సర్ సి.వి రామన్ ను సత్కరించింది.

## ఘనంగా టైలర్స్‌ల దినోత్సవం

### కుంటుపడుతున్న కుట్టు మిషన్ల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి..అధ్యక్షుడు అల్లాబక్షు






**కోదాడ అక్షిత ప్రతినిధి**

టైలర్స్ డే దినోత్సవం సందర్భంగా నవోదయ టైలరింగ్ మాస్టర్స్ అసోసియేషన్ కోదాడ ఆధ్వర్యంలో ఈరోజు గాంధీ పార్క్ సమీపంలో టైలర్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు అధ్యక్షుడు అల్లా బక్షు ప్రధాన కార్యదర్శి మునిగంటి నాగాచారి కుట్టు మిషన్ల పితామహుడు ఎలియాస్ హువే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు వీరి ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేసి టైలర్ డే ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథులు చాంద్ పాషా సూర్య ప్రకాష్ మాట్లాడుతూ రోజు మొత్తం కష్టపడితే వచ్చే 500 తో కుటుంబం గడవట్లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు టైలర్స్ కుటుంబాలను ఆదుకోవాలని 200 యూనిట్లు కరెంటు ఫ్రీగా అందించాలని కంటి చూపు తగ్గి మోకాళ్ళ నొప్పులతో రోగాల పాలవుతున్నారని సంక్షేమ పథకాలు ఇల్లు ఇళ్ల పట్టాలు అందించాలని వాళ్లు ప్రభుత్వాన్ని కోరారు రెడీమేడ్ వ్యవస్థ దినదినాభివృద్ధి చెందుతూ కుట్టు మిషన్ల జీవితాలు దుర్భరంగా ఉన్నాయని వెంటనే ప్రభుత్వాలు స్పందించి ఆదుకోవాలని వారన్నారు కార్యక్రమంలో ఎస్.కె నాగుల్ మీరా హరీష్ సమీర్ పవన్ జానీ మౌలానా కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలు



**మరిపెడ అక్షిత ప్రతినిధి:-**

మరిపెడ మండల కేంద్రంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఘనంగా నిర్వహించరు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రెవిన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వం విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రాంచందర్ నాయక్,మాజీ సెంట్రల్ మినిస్టర్ బలరాం నాయక్హాజరై మాట్లాడుతూ గొప్ప సంఘసంస్కర్త తన రచనలతో, పాటలతో సంచార జీవితం సాగిస్తున్న బంజారాలను ఒక దగ్గరకు చేరదీసి ప్రకృతి కి అనుగుణంగా ఎలా బతకాలో, సంఘటితంగా ఎలా ఉండాలో బోధనలు చేసిన మహానుభావుడు .అంతేకాకుండా ఆ రోజుల్లో మూఢనమ్మకాలు , జంతుబలులను వ్యతిరేకించినటువంటి సామాజిక సంస్కర్త అని అన్నారు.మరియు అల్ ఇండియా ఆదివాసీ చైర్మన్ బెల్లం నాయక్, సెంట్రల్ మినిస్టర్ బలరాం నాయక్ , పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# యుద్ధం ఆగితేనే ఉక్రెయిన్‌లో శాంతి




పశ్చిమ దేశాలు ఈ ప్రాంతంలో ఆధిపత్య భ్రమలను విడనాడి రష్యాను ఆందోళనకు గురిచేస్తున్న అంశాలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటేనే శాంతి లభిస్తుంది. యుద్ధ పిపాసి అమెరికా, దాని మిత్రదేశాలు అందుకు ప్రధాన అడ్డంకిగా వున్నాయి. మితవాద జాత్యహంకార ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లదిమిర్ జెలెన్‌స్కీ వారి ఆయుధంగా వున్నాడు.రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం శనివారంతో మూడవ సంవత్సరంలోకి ప్రవేశించింది. ఈ యుద్ధం సమీప భవిష్యత్తులో ఆగిపోతుందన్న ఆశ పెట్టుకోలేమని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల హైకమిషనర్ వోల్కర్ టర్క్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రత్యర్థులకు భారీ నష్టం వాటిల్లిందని ఇరు వర్గాలు చెబుతున్నాయి. తనకు జరిగిన నష్టాన్ని, తన దేశంలో చోటుచేసుకున్న విధ్వంసాన్ని ఎవరూ వెల్లడించరు. ఇప్పటికే 2,00,000 మంది మరణించారని, వీరిలో చాలా మంది రష్యన్ సైనికులు ఉన్నారని పాశ్చాత్య వర్గాలు చెబుతున్నాయి. గత రెండేళ్లలో 14 లక్షలకు పైగా ఉక్రేనియన్లు శరణార్థులుగా మారారని ఐ.రా.స అంచనా వేసింది. జనాభాలో దాదాపు మూడింట ఒక వంతు (65 లక్షల మంది) ఉక్రేనియన్లు ఇప్పటికే 11 తూర్పు యూరోపియన్ దేశాలలో శరణార్థులుగా బతుకీడ్చుతున్నారు.

ఉక్రెయిన్‌లోని మరిన్ని ప్రాంతాలు రష్యా ఆధీనంలో ఉన్నాయని నివేదికలు చెబుతున్నాయి. ఉక్రేనియన్ దళాలు గత వారం తూర్పు పట్టణం అవ్దివ్కా నుండి ఉపసంహరించుకోవలసి వచ్చింది. గత మే నెలలో బఖ్‌ముత్‌ను స్వాధీనం చేసుకున్న తర్వాత రష్యా ఇదే అతి పెద్ద విజయంగా భావిస్తోంది.ఉక్రెయిన్‌లో 2022 ఫిబ్రవరి 24న రష్యా ఉక్రెయిన్‌లో సైనిక చర్య చేపట్టింది. పశ్చిమ దేశాలు, అమెరికా నేతృత్వంలోని సైనిక కూటమి 'నాటో' ఉక్రెయిన్‌కు ఆయుధాలు, డబ్బు ఇచ్చి రష్యాకు వ్యతిరేకంగా ఎగదోయడంతో అది యుద్ధంగా మారింది. మొదటి నుండి, పాశ్చాత్య దేశాలు, వాటి నియంత్రణలో ఉన్న అంతర్జాతీయ మీడియా రష్యాను దురాక్రమణదారుగా చిత్రీకరించడానికి, ఒంటరిని చేయడానికి ప్రయత్నించాయి. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఐరోపాలో జరిగిన అతి పెద్ద యుద్ధానికి రష్యాను బాధ్యురాలిని చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. గత ఫిబ్రవరిలో మ్యూనిచ్‌లో జరిగిన భద్రతా సదస్సులో రష్యాకు వ్యతిరేకంగా జరిగే చర్యలకు ప్రపంచ మద్దతు లభించదని వారు విశ్వసించారు. రష్యాపై ఆంక్షలను మరింత కఠినతరం చేయాలని అమెరికా, యూరోపియన్ యూనియన్ నిర్ణయించాయి. యుద్ధంలో తటస్థంగా ఉన్న చైనాపైనా, యూరోపియన్ యూనియన్ ఆంక్షల అస్త్రాన్ని ప్రయోగించింది. మిలిటరీ టెక్నాలజీని రష్యాకు బదిలీ చేశారన్న ఆరోపణలపై మూడు చైనా కంపెనీలపై ఎగుమతి నిషేధం విధించాలని యూరోపియన్ యూనియన్ తాజాగా నిర్ణయించింది. మరోవైపు, యునైటెడ్ స్టేట్స్, ఇతరులు ఉక్రెయిన్‌కు వేల బిలియన్ డాలర్ల ఆయుధ సాయం అందిస్తున్నాయి.యుద్ధం ప్రారంభమై రెండేళ్లుగడిచాయి. జానికి ఉక్రెయిన్-రష్యా వివాదం దశాబ్ద కాలంగా కొనసాగుతోంది. ఉక్రెయిన్‌కు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన అధ్యక్షుడు విక్టర్ యనుకోవిచ్ పాశ్చాత్య మద్దతుతో జరిగిన తిరుగుబాటులో పదవీచ్యుతుడైనప్పుడు రష్యా-ఉక్రెయిన్ సంబంధాలు క్షీణించాయి. ఈ నేపథ్యంలో రిఫరెండం నిర్వహించి క్రిమియా ద్వీపకల్పాన్ని రష్యా తన ఆధీనంలోకి తీసుకుంది. తదనంతరం, రష్యా %--% ఉక్రెయిన్ దేశాలు జర్మనీ-ఫ్రాన్స్ మధ్యవర్తిత్వంతో మిన్స్క్‌లో చర్చలు జరిపి రెండు ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. అయితే ఉక్రెయిన్ ఈ ఒప్పందాలను కూడా ఉల్లంఘించింది. క్రిమియాతో సహా కోల్పోయిన భూభాగాలను తిరిగి పొందేందుకు సైనిక శక్తిని పెంపొందించడానికి ఉక్రెయిన్‌కు సమయం ఇవ్వడానికి ఈ ఒప్పందాలు ఉద్దేశించినట్లు మధ్యవర్తులు తర్వాత వెల్లడించారు. అదనంగా, 'నాటో'లో ఉక్రెయిన్ సభ్యత్వాన్ని అందించడానికి పాశ్చాత్య కూటమి నిరంతర ప్రయత్నాలు రష్యాకు ఆమోదయోగ్యం కాదు. ఈ విధంగా రష్యాను చుట్టుముట్టడానికి ఒక దశాబ్దానికి పైగా అమెరికన్లు కొనసాగించిన రెచ్చగొట్టుడు చర్యలు రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి కారణమయ్యాయి.పశ్చిమ దేశాలు ఈ ప్రాంతంలో ఆధిపత్య భ్రమలను విడనాడి రష్యాను ఆందోళనకు గురిచేస్తున్న అంశాలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటేనే శాంతి లభిస్తుంది. యుద్ధ పిపాసి అమెరికా, దాని మిత్రదేశాలు అందుకు ప్రధాన అడ్డంకిగా వున్నాయి. మితవాద జాత్యహంకార ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లదిమిర్ జెలెన్‌స్కీ వారి ఆయుధంగా వున్నాడు. ఉక్రెయిన్‌లో పాశ్చాత్య ఎత్తుగడలను ప్రపంచం అర్థం చేసుకున్నందున ఇక్కడ వారి ఆటలు సాగడంలేదు.

## మార్కెట్లోకి సామ్‌సంగ్ గెలాక్సీ బుక్4 సిరీస్



గుర్‌గావ్ :

ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ మార్కెట్లోకి గెలాక్సీ బుక్4 ప్రో 360, బుక్4 ప్రో, బుక్4 360తో కూడిన పిసి లైనప్ సీరిస్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు ప్రకటించింది. భారత్‌లో వీటి అమ్మకాలను ప్రారంభించినట్లు పేర్కొంది. ఈ సీరిస్‌ను కొత్త ఇంటెలిజెంట్ ప్రాసెసర్, ఇంటరాక్టివ్ డిస్‌ప్లేతో తెచ్చినట్లు తెలిపింది. వీటి ధరల శ్రేణిని రూ.1,63,990 నుంచి రూ.1, 1,14,990గా నిర్ణయించినట్లు పేర్కొంది.

## ఆర్థిక అక్షరాస్యతపై ఎస్ఎల్‌బిసి వాకథాన్

హైదరాబాద్ :

ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగా స్టేట్ లేవల్ బ్యాంకర్స్ కమిటీ (ఎస్ఎల్‌బిసి) తెలంగాణ మంగళవారం '2కె వాకథాన్'ను నిర్వహించింది. ఉస్మానియా యూనివర్శిటీ క్యాంపస్‌లో ఉదయం 7 గంటలకు ఈ పరుగు సాగింది. ఇందులో ఆర్‌బిఐ, వివిధ బ్యాంక్‌లకు సంబంధించిన 400 మంది



అధికారులు, ఉద్యోగులు సహా ఓయు విద్యార్థులు పాల్గన్నారు. ఆర్‌బిఐ హైదరాబాద్ రీజినల్ డైరెక్టర్ కె నిఖిలా, ఎస్‌బిఐ హైదరాబాద్ సిజిఎం రాజేష్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై రన్నర్స్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంచారు.

# డెంగ్యూ వ్యాక్సిన్ తయారీలోకి బిఇ-జపనీస్ తకెడతో భాగస్వామ్యం

Takeda

BE Biological E. Limited
Celebrating Life Every Day



హైదరాబాద్ :


బయోలాజికల్ ఇ (బిఇ) డెంగ్యూ వ్యాక్సిన్ ఉత్పత్తిలోకి ప్రవేశిస్తున్నట్లు ప్రకటించింది. జపనీస్ ఔషద ఉత్పత్తుల కంపనీ తకెడతో భాగస్వామ్యం కుదుర్చుకోవడం ద్వారా డెంగ్యూ వ్యాక్సిన్లను తయారు చేయనున్నట్లు తెలిపింది. తొలుత ఏడాదికి 5 కోట్ల డోసులను ఉత్పత్తి చేయనుంది. 2030 నాటికి ఏడాదికి 10 కోట్ల డోసుల ఉత్పత్తిని పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఐడిటి బయోలాజిక జిఎంబిహెచ్ భాగస్వామ్యంతో తకెడ ప్రస్తుతం జర్మనీలోని ప్లాంట్‌లో వ్యాక్సిన్లను ఉత్పత్తి చేస్తుంది. తకెడా ప్రస్తుతం 'క్యూడెంగ' పేరుతో డెంగ్యూ వ్యాక్సిన్లను అభివృద్ధి చేస్తోంది. దీనికి ప్రపంచంలోని 30 దేశాల్లో అనుమతి ఉంది. యూరప్, బ్రిటన్, ఇండోనేసియా, థాయిలాండ్ తదితర దేశాల్లోని ప్రయివేటు మార్కెట్‌లో పిల్లలకు, పెద్దలకు ఈ వ్యాక్సిన్ అందుబాటులో ఉంది. అర్జెంటినా, బ్రెజిల్‌లో ప్రభుత్వాలు ఈ వ్యాక్సిన్‌ను అందిస్తున్నాయి. 0.5 ఎంఎల్ కలిగిన ఈ డోస్‌ను మూడు నెలల్లో రెండు సార్లు తీసుకోవాల్సి ఉంటుంది."సంక్లిష్టమైన వ్యాక్సిన్‌ల తయారీ ప్రపంచంలోనే బలమైన భాగస్వాములను ఆకర్షించే ఒక ఇన్‌స్టిట్యూట్‌ను సృష్టించడం మేము అదృష్టంగా భావిస్తున్నాము. అందరికీ ఆరోగ్యకరమైన భవిష్యత్తును ఇవ్వాలనే మా లక్ష్యానికి ఇది నిదర్శనం." అని బిఇ మేనేజింగ్ డైరెక్టర్ మహిమా దాట్ల పేర్కొన్నారు. "డెంగ్యూ నివారణకు తకెడ దీర్ఘకాల లక్ష్యంలో భాగంగా ప్రమాదంలో ఉన్న వారికి విస్తృతంగా టిఏకే003 వ్యాధి నిరోధక టీకాలను అందుబాటులో ఉంచాలని నిర్దేశించుకున్నాం. తద్వారా రోగులు వ్యాధి నిరోధకత ప్రయోజనం పొందే అవకాశం ఉంది. గతేడాది మేము ప్రయివేటు మార్కెట్‌లలో విజయవంతంగా దీనిని అందుబాటులోకి తీసుకువచ్చాము. ఇప్పుడు కొన్ని పబ్లిక్ ప్రోగ్రామ్‌లలో అందుబాటులోకి తీసుకువచ్చాము. మరింత విస్తృత ప్రజారోగ్య ప్రభావానికి మద్దతు ఇవ్వడానికి వివిధ భాగస్వాములతో కలిసి పని చేస్తున్నాము." అని తకెడ గ్లోబల్ వ్యాక్సిన్ బిజినెస్ యూనిట్ ప్రెసిడెంట్ గ్యారీ డుబిన్ పేర్కొన్నారు.

# రాందేవ్ బాబాపై సుప్రీంకోర్టు మండిపాటు

## పతాంజలి తప్పుడు ప్రకటనలపై ఆగ్రహం

న్యూఢిల్లీ :

బడా వ్యాపారవేత్త, యోగా గురు రాందేవ్ బాబాపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రజలను తప్పుదోవ పట్టించే పతాంజలి వ్యాపార ప్రకటనలపై మండిపడింది. కంపెనీ ఉత్పత్తుల ప్రచారం, వాటి సామర్థ్యానికి సంబంధించిన ప్రకటనల విషయంలో కోర్టు ఇది వరకు ఇచ్చిన ఆదేశాలను ఉల్లఘించడంపై రాందేవ్ బాబా, పతాంజలి కంపెనీ సిఇఒ బాలకృష్ణకు నోటీసులు జారీ చేసింది. ఆధునిక వైద్య విధానాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై గతేడాది నవంబర్‌లో విచారణ జరిపిన న్యాయస్థానం పతంజలిని తీవ్రంగా హెచ్చరించింది. వివిధ రకాల వ్యాధులను నయం చేస్తుందంటూ అసత్య, తప్పుదోవ పట్టించే ప్రకటనలు ఇవ్వొద్దని ఆదేశాలు ఇచ్చింది. లేదంటే కోర్టు తీవ్రంగా పరిగణించాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఇకపై ఎలాంటి ఉల్లంఘనలూ జరగవంటూ అప్పట్లో పతాంజలి కోర్టుకు హామీ ఇచ్చింది. దీన్ని మళ్ళీ విస్మరించడంతో ఐఎంఎ కోర్టు దృష్టికి తీసుకొచ్చింది. కంపెనీ ఉత్పత్తుల ప్రచారం, వాటి సామర్థ్యానికి సంబంధించిన ప్రకటనల విషయంలో కోర్టుకు ఇచ్చిన హామీని ఉల్లంఘించడంపై న్యాయమూర్తులు హిమా కోహ్లీ, అమనుల్లాతో కూడిన ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆదేశాలను ఉల్లంఘించినందుకు ఎందుకు చర్యలు తీసుకోకూడదో తెలపాలంటూ రామ్‌దేవ్ బాబాకు, సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ ఆచార్య బాలకృష్ణకు నోటీసులు జారీ చేసింది. ఇతర వైద్య విధానాలపై ప్రభావం చూపేలా ప్రింట్ లేదా ఎలక్ట్రానిక్ మాధ్యమాల్లో ఎలాంటి ప్రకటనలూ ఇవ్వొద్దని మరోసారి హెచ్చరించింది. అదే విధంగా ప్రకటనల విషయంలో చూసీ చూడనట్లుగా కేంద్రం వ్యవహరించడాన్ని అత్యున్నత న్యాయస్థానం తప్పుబట్టింది.




## వచ్చే ఏడాది భారత మార్కెట్లోకి స్కోడా కొత్త ఎస్‌యువి కారు




న్యూఢిల్లీ :

వచ్చే ఏడాది ప్రథమార్థంలో భారత్‌లో తన కాంపాక్ట్ ఎస్‌యువిని విడుదల చేయనున్నట్లు లగ్జరీ కార్ల తయారీ కంపెనీ స్కోడా ఆటో వెల్లడించింది. దీనికి వినియోగదారుల నుంచి పేరు ప్రతిపాదనలను స్వీకరిస్తున్నట్లు తెలిపింది. ఆ పేరు కచ్చితంగా కెతో ప్రారంభమై.. క్యూతో ముగియాలని సూచించింది. దీంతో భారత్‌లో 2026 నాటికి లక్ష యూనిట్ల అమ్మకాలను చేరాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు స్కోడా ఆటో ఫోక్స్‌వ్యాగెన్ ఇండియా (ఎస్ఎవిడబ్ల్యుఐపిఎల్) ఎండి, సిఇఒ పియూష్ అరోరా తెలిపారు.

## పిపిబిఎల్ బోర్డు నుండి తప్పుకున్న విజయ్ శేఖర్ శర్మ

న్యూఢిల్లీ :

పేటిఎం వ్యవస్థాపకుడు విజయ్ శేఖర్ శర్మ పేటిఎం పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్ (పిపిబిఎల్) బోర్డ్ పదవి నుండి తప్పుకున్నారు. పార్ట్‌టైమ్ నాన్ ఎగ్జిక్యూటివ్ చైర్‌పర్సన్ , పిపిబిఎల్ బోర్డ్ సభ్యుని పదవికి సోమవారం రాజీనామా చేశారు. ఇటీవల అన్ని పేటియం సేవలపై ఆర్‌బిఐ పలు ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 29 తర్వాత కొత్త అకౌంట్స్, డిపాజిట్లు, క్రెడిట్ ట్రాన్సాక్షన్స్ జరపవద్దని జనవరి 31న ఆంక్షలు విధించింది. అనంతరం గడువును మార్చి 15కి పొడిగించింది. పేటిఎం పేమెంట్స్ బ్యాంక్ బోర్డ్ నుండి తమ నామినీని ఉపసంహరించుకున్నామని, స్వతంత్ర మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లను మాత్రమే బోర్డు ఎంపిక కోసం మద్దతుఇస్తుందని పేటిఎం మాతృసంస్థ వన్ 97 కమ్యూనికేషన్స్ సోమవారం ప్రకటించింది. పేటిఎం పేమెంట్స్ బ్యాంక్ తన బోర్డు ఆఫ్ డైరెక్టర్లను పునర్‌నిర్మించింది. ఇద్దరు మాజీ అధికారులను, ఇద్దరు మాజీ బ్యాంకర్లను నియమించినట్లు సోమవారం బాంబేస్టాక్ ఎక్సేంజ్ ఫైలింగ్‌లో తెలిపింది. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ ఛైర్మన్ శ్రీనివాసన్ శ్రీధర్, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి దేబేంద్రనాథ్ సారంగి, బ్యాంక్ ఆఫ్ బరోడా మాజీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అశోక్ కుమార్ గార్గ్, మాజీ ఐఎఎస్ అధికారి రజ్నీ సెఖ్రి సిబాల్‌ను బోర్డు డైరెక్టర్లుగా పిపిబిఎల్‌గా నియమించింది. ఇటీవలే వారు స్వతంత్ర డైరెక్టర్లుగా చేరినట్లు తెలిపింది.



# మోడల్ సైన్స్ ఫెస్ట్ లాంగ్వేజ్ ల్యాబ్

– సబ్జెక్టుల వారిగా ప్రదర్శించిన విద్యార్థులు



**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మండల%శీ% లోని పెద్దాపురం ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ కవిత ఆధ్వర్యంలో మోడల్ సైన్స్ ఫెస్ట్ నిర్వహించారు. ఇందులో భాగంగా లాంగ్వేజ్ ల్యాబ్ తెలుగు హిందీ ఇంగ్లీషు గణితం సైన్స్ సోషల్ కు సంబంధించి సబ్జెక్టుల వారిగా బోధనాభ్యాసన కృత్యాలను విద్యార్థులే తయారు చేసి విశ్లేషణాత్మకంగా ప్రదర్శించడం జరిగింది. బోధనభ్యాస కృత్యాల సందర్శనార్థం స్థానిక ప్రాథమిక పాఠశాల పెద్దాపురం విద్యార్థులు ఉపాధ్యాయులు స్థానిక మాజీ సర్పంచ్ వార్డ్ మెంబర్లు మైనార్టీ సెల్ అధ్యక్షుడు రవుఫ్ మియాల పాల్గొని విద్యార్థులను ప్రశంసించారు. అదేవిధంగా నాంపల్లిలో శ్రీ కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు స్థానిక మండల కేంద్రంలో గల ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ మోడల్ సైన్స్ ఫెస్ట్ ను పిల్లల ప్రదర్శన రీతులను అభినందించారు. పాఠశాల భవన సముదాయ వాతావరణం ని చూసి మెచ్చుకున్నారు అదేవిధంగా పాఠశాలలు బ్యూటీ అండ్ వెల్నెస్ సంబంధించి కూడా బాగా ఆకట్టుకునేటట్టు కృత్యాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం గ్రామ మాజీ సర్పంచ్ వార్డు మెంబర్లు పలు పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విస్డం పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు






**అక్షిత న్యూస్ (పర్వతగిరి)రాయపర్తి**

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని మండల కేంద్రంలోని విస్డం పాఠశాలలో బుధవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫెస్టులో విద్యార్థులు రూపొందించిన 60 రకాల విజ్ఞాన శాస్త్ర నమూనాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థుల్లో విజ్ఞాన శాస్త్రం పట్ల ఉన్న అభిరుచిని పెంపొందించడానికి శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవడానికి ఇలాంటి సైన్స్ ఫెస్టులు దోహదపడతాయని ప్రతి విద్యార్థి పరిసరాలను పరిశీలిస్తూ నూతన విషయాలను వెలికి తీయాలని నేటి విద్యార్థులు రాబోయే తరాలకు గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని పాఠశాల ప్రిన్సిపాల్ దేవేందర్ ఈ సందర్భంగా అన్నారు. సివి రామన్ చిత్రపటానికి పూలమాల అలంకరించి సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన అనంతరం విద్యార్థులచే రూపొందించబడిన విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ వాసులతో కలిసి సందర్శించి విద్యార్థులను అభినందించారు అనంతరం నిర్వహించిన సైన్స్ క్విజ్ విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు సుధాకర్ శ్రీనివాస్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉచిత వెబ్ డిసైనింగ్ ట్రైనింగ్ పోస్టర్ ఆవిష్కరించిన డిఎస్పీ

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



మిర్యాలగూడ పట్టణ యువతి యువకులు, ఐటీ రంగ ఔత్సాహికుల కొరకు రోబోకలాం టెక్నాలజీస్ సంస్థ సౌజన్యంతో జాబ్ ఓరియంటెడ్ ట్రైనింగ్ పోస్టర్స్ ను మిర్యాలగూడ డిఎస్పీ ఎం. రాజశేఖర్ రాజు బుధవారం పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో ఆవిష్కరించారు.సామరిటన్స్ స్టాండ్ అప్ అర్గనైజేషన్ ఆందుబాటులోకి తెచ్చిందని ఈ సందర్భంగా ట్రైనర్స్ అండ్ వాలంటీర్స్ సంస్థ అధ్యక్షుడు ఎండిసాజీద్ అన్నారు. ట్రైనింగ్ లో వెబ్ డిజైనింగ్, డిజిటల్ మార్కెటింగ్, సోషల్ మీడియా మేనేజ్మెంట్ పై శిక్షణ జరుగుతుందని అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నగర యువత స్కిల్స్ ని డెవలప్ చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. 45 రోజుల పాటు జరిగే శిక్షణలో ఏదైన డిగ్రీ పాస్, ఫెయిలయిన విద్యార్థులు, జాబ్స్ కోసం ప్రయత్నిస్తున్న వారు అవకాశాన్ని వినియోగించడానికి ందు క్లిక్ చేయాలన్నారు. సామారిటన్స్ సంస్థ ద్వారా 2014 నుండి ఎంతో మంది విద్యార్థులు లబ్ధి పొంది ఉన్నత స్థానాలలో సేవలందిస్తున్నామన్నారు. అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో నిర్వాహకులు ప్రసన్న కుమార్, రమేష్, నేమత్ పాల్గొన్నారు.








# అక్రమంగా ఇసుక రవాణ చేస్తున్న ట్రాక్టర్లు పట్టివేత

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం ఆలగడప గ్రామ శివారు మూసి నది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న 4 ట్రాక్టర్లను బుధవారం పట్టుకున్నామని రూరల్ ఎస్ఐ సతీష్ వర్మ తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానుల పై కేసులు నమోదు చేసుకున్నామని తెలిపారు.

# బీజేపీ స్టేట్ సోషల్ మీడియా కమిటీ సభ్యునిగా కొన్నే వాసి....





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నె గ్రామానికి చెందిన వేముల వేణుగోపాల్ గౌడ్ ను బీజేపీ సోషల్ మీడియా కమిటీ సభ్యునిగా నియమిస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేసారు.గత 5సంవత్సరాలుగా పార్టీ సిద్ధాంతాలకు లోబడి పనిచేస్తు, యువమోర్చ సోషల్ మీడియా లో కీలకంగా పనిచేసినందుకు వేణుగోపాల్ గౌడ్ కు సోషల్ మీడియా రాష్ట్ర కమిటీ లో చోటు కల్పించినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. తనపై నమ్మకముంచి బాధ్యతలు అప్పజెప్పిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షునికి వేణుగోపాల్ గౌడ్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్రలను తిప్పికొట్టాలి.. కేటీఆర్ పిలుపు



**అక్షిత ప్రతినిధి :**

కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కాంగ్రెస్ పన్నుతున్న కుట్రలను తిప్పికొట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ వాస్తవ, అవాస్తవాలపై పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ రూపొందించిన కరపత్రాన్ని సిరిసిల్లలో ఆయన బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూఎంపీ ఎన్నికల్లో ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కూల్చేందుకు కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. మేడిగడ్డలో కుంగిన మూడు పిల్లర్లను తొలగించి మరమ్మతులు చేసి ప్రాజెక్ట్‌ను పునరుద్ధరించాల్సిన ప్రభుత్వం అసత్య ఆరోపణలతో బీఆర్ఎస్ పార్టీని బద్నాం చేసే కుట్ర పన్నుతోందని విమర్శించారు.ప్రపంచంలోనే నంబర్ వన్ ప్రాజెక్ట్‌గా పేరుగాంచిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో ఏర్పడిన చిన్న చిన్న సాంకేతిక లోపాలను భూతద్దంలో చూపిస్తూ ప్రాజెక్ట్ ప్రతిష్టను కాంగ్రెస్ మంటగలుపుతోందని కేటీఆర్ విమర్శించారు. ఓట్ల కోసం రైతుల నోట్లో మట్టిగొట్టే పనులు మానుకోవాలని హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై నిజానిజాలను ప్రజలకు వివరించేందుకు మార్చి ఒకటిన ఛలో కాళేశ్వరం కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. మంథని బీఆర్ఎస్ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు కాళేశ్వరం ప్రాజెక్ట్ పై వాస్తవ, అవాస్తవాలను వివరిస్తూ రూపొందించిన ఈ కరపత్రాన్ని చదివితే పూర్తిగా అవగతమవుతుందని తెలిపారు. పార్టీ శ్రేణులు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కాంగ్రెస్ సాగిస్తున్న కుట్రలను ప్రజలకు కూలంకషంగా వివరించి తిప్పికొట్టాలని కోరారు.

# విప్లవాత్మక పథకాలను ప్రజలకు చేరువయ్యేలా కృషి..హర్కరా వేణుగోపాల్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు సమర్ధవంతంగా అమలులో సమాచార , పౌర సంబంధాల అధికారులదే కీలక పాత్ర అని రాష్ట్ర ప్రభుత్వ పౌర సంబంధాలు, ప్రోటోకాల్ అంశాల సలహాదారు హర్కరా వేణుగోపాల్ అన్నారు. నేడు సచివాలయంలోని తనకార్యాలయంలో సామాచార, పౌర సంబంధాల శాఖ నిర్వహణ పనితీరును సమాచార శాఖ కమీషనర్ ను అడిగి తెలుసుకున్నారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం స్వల్ప కాలంలోనే ప్రవేశ పెట్టిన విప్లవాత్మక పథకాలను ప్రజలకు చేరువయ్యేలా కృషిచేయాల్సిన బాధ్యత సమాచార శాఖ అధికారులపై ఉందని అన్నారు. ప్రధానంగా సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ను మరింత విస్తృతంగా ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అధికార పత్రిక తెలంగాణా మాస పత్రికను రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు చేరే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. సమాచార శాఖ బలోపేతానికి రాష్ట్ర సమాచార శాఖ మంత్రితో కలసి కృషి చేస్తానని స్పష్టం చేశారు. గ్రామీణ స్థాయి జర్నలిస్టులకు ప్రత్యేకంగా శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు.

# మహెూన్నత వ్యక్తి... సీవి రామన్

"వైజ్ఞానిక ఆవిష్కరణలో అంతర్జాతీయ స్థాయి ఖ్యాతిలో నిలిపిన వ్యక్తి సివి రామన్"

ప్రిన్సిపాల్ పుట్టల శ్రీనివాస్









**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

సైన్స్ ప్రజల జీవితాలను మెరుగుపరచడంలో కీలకపాత్ర వహిస్తుంది. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఎస్ఆర్డిజి పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు సైన్స్ కు సంబంధించిన నమూనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ సైంటిస్ట్ డా" నరేష్ కుమార్, పాఠశాల జోనల్ ఇంచార్జ రణధీర్ లు పాఠశాల ప్రిన్సిపాల్ పుట్టల శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. అదేవిధంగా ట్రస్మ రాష్ట్ర, ట్రస్మా పట్టణ అధ్యక్షులు కందుల మధుసూదన్ రెడ్డి , శంకర్ సార్, ఎస్ ఆర్ డి జి కోదాడ బ్రాంచ్ ప్రిన్సిపల్ మహమ్మద్ మునీర్ మరియు సోమ్లా నాయక్ పాల్గొని విద్యార్థులను అభినందించారు. అనంతరం నరేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తితో కలిగి ఉండాలని సూచించారు ప్రతి విషయాన్ని నిశితంగా పరిశీలించి పరిశోధించాలని ఆకాంక్షించారు. జోనల్ ఇంచార్జ్ రణధీర్ విద్యార్థులు చేసిన నమూనాలను పరిశీలించి వాటిపై ఉన్న పరిజ్ఞానాన్ని విద్యార్థులను పరీక్షించారు. భవిష్యత్తు లో విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం ఆ పాఠశాల ప్రిన్సిపాల్ పుట్టల శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆధునిక భారతీయ విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధనా ప్రతిభను అంతర్జాతీయస్థాయిలో ఇనుమడింపజేసిన వ్యక్తుల్లో సర్ సీవీ రామన్ అగ్రగణ్యుడు. వైజ్ఞానిక ఆవిష్కరణల్లో భారతీయులకు నోబెల్ రావడం గగనం.. అలాంటిది సర్ సీవీ రామన్ ఆ ఘనత సాధించి సరికొత్త చరిత్రను లిఖించారు. అంతేకాదు, భౌతిక శాస్త్రంలో నోబెల్ అందుకున్న మొట్టమొదటి ఆసియా వాసిగా రికార్డు నెలకొల్పారు. పరిశోధనల కోసం భారతీయులు విదేశాలకు వెళ్లడమేంటి?. విదేశీయులే.. పరిశోధనల కోసం ఇక్కడకు రావాలని చాటి చెప్పిన మహెూన్నత వ్యక్తి రామన్. అని కొనియాడాడు. అదేవిధంగా విద్యార్థులు ఏ విషయాన్ని అయినా పరిశీలనాత్మకంగా గమనించి అందులోని సత్యాన్ని గ్రహించాలని సూచించారు. అనంతరం సైన్స్ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించి నమూనాలు ప్రదర్శించిన తమ విద్యార్థులకు బహుమతులు జోనల్ ఇంచార్జ్ రణధీర్ తో కలిసి అంతేనా అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సరస్వతి, విజయలక్ష్మి, శ్రావణి, రామకృష్ణ, అశోక్, అజ్గర్, రమేష్, రఫీ, ప్రమోద్ , వ్యాయామ ఉపాధ్యాయులు దుర్గాప్రసాద్, వాణి, వసంత, నేహా, నాగలక్ష్మి, రమ్య, సుధా, అనిత, శోభారాణి, శిరీష, శిరీష మామిడి, శ్రావణి. విద్యార్థినీ విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# శాపంగా పరిణమించిన ఒక్క నిమిషం

## ఇంటర్ పరీక్ష రాయలేకపోయిన ముగ్గురు విద్యార్థులు





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ఇంటర్మీడియట్ పరీక్షలు మిర్యాలగూడ పట్టణంలో బుధవారం ప్రారంభమయ్యాయి. ఇంటర్ ప్రథమ సంవత్సరం లాంగ్వేజ్ 2 పరీక్ష ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగింది. మిర్యాలగూడ లో 7 పరీక్షా కేంద్రాలు మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, చర్చి రోడ్డు లో గల కేఎల్ఎన్. జూనియర్ కళాశాల, వాగ్దేవి జూనియర్ కళాశాల, సాకేత (కెఎల్ఎన్ బాలికల) కళాశాల, సీనాప్సి జూనియర్ కళాశాల, టాకా రోడ్డులో గల శ్రీ గౌతమి జూనియర్ కళాశాల, హనుమాన్ పేట బైపాస్ రోడ్డులో గల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (పాత వాసవి కళాశాల భవనం) పరీక్ష కేంద్రాలుగా ఏర్పాటు చేయగా ప్రతి పరీక్ష కేంద్రంలో సుమారు 250 నుంచి 300 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలోని పరీక్ష కేంద్రానికి 340 మంది విద్యార్థులను కేటాయించారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలో అనుమతించమనే ఇంటర్ బోర్డు నిబంధన విద్యార్థులకు శాపంగా మారిందని పలు విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో ఒక నిమిషం నిబంధనతో ముగ్గురు విద్యార్థులు పరీక్ష రాయలేకపోయారు. ఇంటర్ బోర్డు నిబంధనలతో పరీక్ష కేంద్రంలోకి విద్యార్థులను అనుమతించకపోవడంతో విద్యార్థులు ఏడ్చుకుంటూ వెనుక తిరిగారు. ఒక్క నిమిషం నిబంధనను తొలగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇంటర్ బోర్డు అధికారులు ఏ మేరకు స్పందిస్తారో వేచి చూడాల్సిందే. ఇది ఇలా ఉండగా పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్లను అమలు చేశారు. అదేవిధంగా పరీక్ష జరిగే సమయంలో పట్టణంలోని అన్ని జిరాక్స్ సెంటర్లు మూసి వేయించారు. పరీక్ష కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలను, మొబైల్ ఫోన్లను అనుమతించకపోవడంతో ప్రతి విద్యార్థికి తనిఖీ చేసి కేంద్రంలోకి పంపారు.

# బదిలీపై వెళ్లిన ఎంపిడిఓ జ్యోతిలక్ష్మిని సన్మానించిన జర్నలిస్టులు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ నుండి సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలానికి బదిలీ అయిన ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మిని మిర్యాలగూడ జర్నలిస్టులు బుధవారం సాయంత్రం ఘనంగా సన్మానించారు. ఆమెకు శాలువ కప్పి జ్ఞాపికను అందజేశారు. ఈ బదిలీ ఉద్యోగంలో ఉన్న వారికి సహజమని జర్నలిస్టులు అన్నారు. నూతన మండలంలో అందరి మన్ననలు పొందాలని వారన్నారు. కార్యక్రమంలో జర్నలిస్టులు ఖాజా హామీదుద్దీన్, రంగా శ్రీనివాస్, ఎండి.అస్లాం, జివెంకన్న, రాంప్రసాద్, బొంగారాల మట్టయ్య, మంద సైదులు, మహేష్, నాగరాజు, అరుణ్ కుమార్, నాగేందర్ లున్నారు.

# ఇంటర్ పరీక్షల్లో నిమిషం నిబంధనను ఎత్తివేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నిమిషం నిబంధన తో విద్యార్థుల సంవత్సరం చదువులు బూడిదలో పోసిన పన్నీరులా మారుతున్నాయని ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్ ఆరోపించారు. బుధవారం సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారన్నారు. పేద మధ్యతరగతి విద్యార్థులు సంవత్సరంపాటు ఎంతో కష్టపడి చదివి చివరి క్షణంలో నిమిషం నిబంధన వల్ల నల్లగొండ జిల్లా వ్యాప్తంగా మిర్యాలగూడ, దేవరకొండ కోన్ని ప్రాంతాలలో విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలకు దూరమయ్యారు. ఉచిత బస్సు సౌకర్యంతో గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు సమయానికి బస్సులు రాక విద్యార్థులు ఎంతో ఇబ్బంది పడి పరీక్షలు రాయడానికి వచ్చిన విద్యార్థుల జీవితంలో నీళ్ళు పోయడం చాలా దారుణ విషయమని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి విద్యార్థుల పక్షాన ఆలోచించి తక్షణమే ఇంటర్ బోర్డు




ఉన్నతాధికారులతో మాట్లాడి నిమిషం నిబంధనను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లక్షలరూపాయలు జీతాలు తీసుకుంటున్న ప్రభుత్వ ఉన్నత ఉద్యోగస్తులే సమయ పాలన పాటించడం లేదని గ్రామిణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులు 5నుంచి 10నిమిషాలు లేటు కావడం తో సంవత్సరం చదివిన చదువు బూడిదలో పోసిన పన్నీరుగా మారుతుందని అన్నారు. తక్షణమే నిమిషం నిబంధనను ఎత్తివేయాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపు నివ్వడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్ నాయక్ నాయకులు వదూద్ శివ ముని పాల్గొన్నారు.

# క్రైస్తవులకు అండగా నిలుస్తాం



## మెదక్ చర్చిని సందర్శిస్తా...

## క్రైస్తవ సంఘాల ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

సమాజంలో శాంతి, ప్రేమ సందేశాలను పంచే క్రైస్తవులకు అండగా నిలుస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మెదక్ డయాసిస్ బిషప్ పద్మారావు, రెవరెండ్ జాన్ జార్జ్, డాక్టర్ ఏఎంజే కుమార్, శ్యామ్ అబ్రహం, అనిల్ థామస్ తో పాటు వివిధ చర్చిలకు చెందిన క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, ఇండిపెండెంట్ చర్చిల ప్రతినిధులు సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బుధవారం కలిశారు. చర్చిల ఆస్తుల ఆక్రమణ సహా తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారు ముఖ్యమంత్రికి వివరించారు. స్పందించిన ముఖ్యమంత్రి చర్చిల ఆస్తులకు రక్షణ కల్పిస్తామని, కొత్త చర్చిల నిర్మాణానికి అనుమతులు సులభతరం చేస్తామని హామీ ఇచ్చారు. క్రైస్తవుల శ్మశాన వాటికలకు అవసరమైన స్థలం కేటాయిస్తామన్నారు. మెదక్ చర్చిని సందర్శించాలని చర్చి ప్రతినిధులు కోరగా అందుకు ముఖ్యమంత్రి సుముఖత వ్యక్తం చేశారు. పీసీసీ అధ్యక్షుని హోదాలో ఎన్నికలకు ముందు మెదక్ చర్చిని సందర్శించానని, తప్పకుండా మరోసారి మెదక్ చర్చిని సందర్శిస్తానని తెలిపారు. మల్కాజిగిరి ఎంపీ ఎన్నికలకు ముందు సికింద్రాబాద్‌లో క్రైస్తవ మత పెద్దలతో పలు అంశాలపై చర్చించానని, ఎంపీగా ఎన్నికైన తర్వాత క్రిస్మస్ సహా పలు వేడుకల్లో పాల్గొన్నానని, వారితో సమావేశమయ్యానని గుర్తు చేశారు. అందరి సహకారంతో తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, తమ ప్రభుత్వంలో మతపరమైన స్వేచ్ఛ ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

## దేశంలో భయానక పరిస్థితులు....

2014లో కేంద్రంలో నరేంద్ర మోదీ, రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత భయానక పరిస్థితులు నెలకొన్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ల తర్వాత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ద్వితీయ శ్రేణి పౌరులుగా బతికే పరిస్థితులు నెలకొన్నాయని ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో అల్లర్లు, ఘర్షణలు జరిగితే పాలకులు అణిచివేసేవారని, కానీ పాలకులుగా ఉన్నవారే ఘర్షణలకు కారణమవుతున్నారంటూ మణిపూర్, గుజరాత్ ఘటనలను ముఖ్యమంత్రి ఉదాహరించారు. ఇది దేశ శ్రేయస్సుకు మంచిది కాదని, అంతా పరమత సహనం పాటించాలన్నారు. రాహుల్ గాంధీ కావాలనుకుంటే యూపీఏ పదేళ్ల కాలంలోనే ప్రధానమంత్రి అయ్యేవారని, కానీ ఏనాడూ ఆయన పదవిని ప్రేమించలేదని, ప్రజలను ప్రేమించడం, ప్రజలందరిని కలిపి ఉంచడమే ఆయన లక్ష్యమన్నారు. ఈ క్రమంలోనే రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు జోడో యాత్ర చేపట్టారని, తర్వాత మణిపూర్ నుంచి గుజరాత్‌కు రెండో విడత యాత్ర ప్రారంభించారని తెలిపారు. ఘర్షణలు చోటుచేసుకుంటున్న మణిపూర్‌కు ప్రధానమంత్రి, కేంద్ర హోం శాఖ మంత్రి వెళ్లలేదని, రాహుల్ గాంధీ వెళ్లడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగి వచ్చి ఘర్షణలను నిరోధించాయన్నారు. తెలంగాణలో లౌకిక ప్రభుత్వం ఏర్పడిందని, కేంద్రంలోనూ లౌకిక ప్రభుత్వం ఏర్పాటుకు అంతా సహకరించాలని ఆయన కోరారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసేందుకు ప్రతి ఒక్కరూ మద్దతు తెలపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## మోదీకి మద్దతుగా కేసీఆర్....

జాతీయ స్థాయి ఎన్నికల్లో ప్రాంతీయ పార్టీల ఔచిత్యం లేదని, ప్రాంతీయ పార్టీలు గెలుచుకునే సీట్లన్నీ నరేంద్ర మోదీకి ఉపయోగపడుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ 2014లో 11, 2019లో 9 ఎంపీ సీట్లు గెలిచారని, నరేంద్ర మోదీ తెచ్చిన 370 రద్దు, జీఎస్టీ, నోట్ల ఉపసంహరణ, రైతు వ్యతిరేక బిల్లులకు మద్దతు ఇచ్చారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ప్రతి దశలోనూ కేసీఆర్ మోదీకి మద్దతుగా నిలిచారని ముఖ్యమంత్రి అన్నారు. ఈ నేపథ్యంలో ఓట్ల చీలికకు అవకాశం ఇవ్వవద్దన్నారు. జాతీయ స్థాయిలో లౌకిక ప్రభుత్వం ఏర్పాటుకు కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# మానవత్వం చాటుకున్న బాల్యం మిత్రులు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**అక్షిత న్యూస్ రాయపర్తి**

తమతో చదువుకున్న వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మరణించడంతో చలించిపోయిన బాల్య మిత్రులు కుటుంబానికి ఆర్థిక సాయం చేసి మానవత్వం చాటుకున్నారురాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన శ్రీనివాస్ ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు ఆటో కిరాయికి వర్ధన్నపేటకు వెళ్ళి స్వగ్రామమైన మైలారం వస్తుండగా హెచ్ పి గ్యాస్ గోదాం ముందు ఆటోను ఆర్టీసీ బస్సు బలంగా డీకొట్టడంతో ఆటో రెండు ముక్కలై గూడెల్లి శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందాడు. అతని చదువుకున్న 94- 95 సంవత్సరం 10వ తరగతి బాల్య మిత్రులందరి కలిసి బుధవారం నాడు 31,200/- రుపాయలను వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించేశారు. పేదరికంతో ఉన్న ఈ కుటుంబానికి థాతలు ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందజేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రత్నాకర్, రత్నాకర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, యాకయ్య, నాగమల్ల సంతోష్ కుమార్, రామగిరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలంలో కబ్జాకు ప్రయత్నం...

## గతంలో ఇదే స్థలంలో నిర్మాణాన్ని చేపడితే. అక్షిత వార్త ఎఫెక్ట్తో తో కూల్చివేసిన రెవెన్యూ అధికారులు....

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధిలో ప్రభుత్వ స్థలాలు కాపాటంలో రెవెన్యూ అధికారులు విఫలమైపోతున్నారని విమర్శలు బలంగా.వినిపిస్తున్నాయి..దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధి. మల్లంపేట లోని సర్వేనెంబర్ 55 ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణం జరుగుతుందని గతంలో ఇదే స్థలంలో అక్రమ నిర్మాణం కూల్చివేసిన తాసిల్దార్ మల్లయ్య. ఆర్ఐ రేణుక. వీఆర్ఏ కృష్ణ ఆధ్వర్యంలో కూల్చివేతలు చేపట్టారు. మళ్లీ ఇదే స్థలంలో అక్రమ నిర్మాణం



జరుగుతుందని స్థానికుల సమాచారం. ఫిర్యాద మేరకు తాసిల్దార్ సుచరిత స్పందించి వెంటనే పరిశీలన చేసి చర్యలు చేపట్టాలని రెవెన్యూ ఇన్స్పెక్టర్ భారతి కి తెలిపారు. తాసిల్దార్. ఆదేశాల మేరకు ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాన్ని పరిశీలన చేసి వెంటనే రెవెన్యూ సిబ్బంది జెసిబి తో కూల్చివేత్తలు. చేపట్టారు.నాడు...నేడు మళ్లీ కూల్చివేసిన స్థలాలలో ఏకంగా టిప్పర్లతో మట్టి డంపింగ్. చేస్తున్నారు. ఈ తతంగం అంతా చూస్తే తెలిసే జరుగుతుందా. తెలియక జరుగుతుందనే పలు అనుమానాలకు తావిస్తుందని వినికిడి. ఇదే స్థలంలో సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని మల్లంపేట ప్రజలు కోరుతున్నారు కోట్ల రూపాయల ప్రభుత్వ స్థలం కబ్జాలకు పాల్పడితే కనీసం కేసులు కూడా నమోదు చేయడం లేదు రెవెన్యూ అధికారులు పై విమర్శిస్తున్నారు. ఏది ఏమైనా సర్వీస్ రోడ్ కు ఆనుకొని ఉన్న ఈ ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని ప్రభుత్వ స్థలంలో సూచిక బోర్డు ఏర్పాటు చేసి రక్షించాలని ప్రజలు కోరుతున్నారు..తాసిల్దార్. సయ్యద్ అబ్దుల్ మతిన్ మాట్లాడుతూ మండల పరిధిలో ప్రభుత్వ స్థలాలలో కూల్చిన చోట మళ్లీ నిర్మాణాలు చేపడితే సహించబోమని చట్టపరమైన చర్యలు కేసులు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేస్తామని.. హెచ్చరించారు.



# స్కూల్ పిల్లలతో బెల్టు షాప్ లకు మద్యం సరఫరా చేస్తున్న ప్రసాద్ వైన్స్

- పదహారేండ్లు కూడా దాటని యువతకు మద్యం అమ్ముతున్న ప్రసాద్ వైన్స్
- యువత చెడిపోవడానికి ప్రత్యేక నిదర్శనం
- నిద్ర మత్తులో ఎక్సైజ్ శాఖ

**నాంపల్లి, అక్షిత న్యూస్:**







నాంపల్లి మండలం లో స్కూల్ పిల్లలతో గుట్టు సప్పుడు కాకుండా గ్రామాలలో మద్యం దుకాణాలకు మద్యం సరఫరా చేస్తున్నారు. పదహారేళ్లు దాటని పిల్లలకు మద్యం అమ్మి తాగుడుకు బానిసలు గా చేస్తున్నారు ఎక్సైజ్ శాఖ వారు ముడుపులు అందుకొని చూచి చూడనట్టుగా వ్యవహరిస్తూ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు అడ్డు అదుపు లేకుండా మద్యం యువతకు అమ్ముతున్నారు. అంతేకాదు ఇక్కడ రెండు వైన్స్ లు ఒకటి శ్రీ సాయి వైన్స్ రెండోది ప్రసాద్ వైన్స్ ఈ వైన్స్ లు ఇళ్ల మధ్యలో స్కూల్ పక్కన ఉన్నాయి చిన్నపిల్లల్ని మైనార్టీ వాళ్ళని పర్మిట్ రూమ్ లో




పనిచేస్తున్నారు. లేబర్ ఆఫీస్ వాళ్ళు కూడా పట్టనట్టే ఉన్నారు. యువతను చెడుదారులు పట్టిస్తున్నారు. ఇప్పటికైనా ఎక్సజ్ అధికారులు నిద్ర మత్తు వీడి మేలుకొని దీనిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

# అధిష్టానం నిర్ణయించిన వారే మండల అధ్యక్షుడు కావాలి....

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లెల్ల దయాకర్ రెడ్డి...

**జనగామ అక్షిత ప్రతినిధి:**

జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మురి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు మండల ప గ్రామాలలో గ్రామ శాఖ అధ్యక్షులను గ్రామ కమిటీలను ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. అలాగే మండల అధ్యక్షుడుని పార్టీ అధిష్టానం జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి నిర్ణయం మేరకు మండల అధ్యక్షుని నియామకం జరుగుతుందని తెలిపారు. పార్టీలో గ్రూప్ రాజకీయాలు చేయకూడదని ఎవరు కూడా పార్టీ యొక్క నియమ నిబంధనలు ఉల్లంఘించి మాట్లాడకూడదని అన్నారు. త్వరలో మండల అధ్యక్ష నియామకం ఉంటుంది తెలియజేశారు. కార్యకర్తలు నాయకులు కలిసికట్టుగా పనిచేసే పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com



# వార్తలు నిజమేనా?

నిర్ణయాలు వేగవంతంగా తీసుకోవడంలో మాస్టర్ నందమూరి బాలకృష్ణ. కథ నచ్చితే దర్శకుడికి అనుభవం లేకపోయినా అవకాశాలిచ్చేస్తారాయన. దానికి చాలా ఉదాహరణలున్నాయి. ప్రస్తుతం సోషల్ మీడియాలో బాలయ్య వార్తలకున్నంత డిమాండ్ ఎవరికీ లేదు. ఆయన విజయాలే దానికి కారణం కావొచ్చు. రేటింగులకోసం ఏదో ఒక బాలయ్య వార్తని వండి వార్చేయడం నెటిజన్స్‌కి పరిపాటైపోయింది. రీసెంట్‌గా బాలయ్యకు సంబంధించిన రెండు వార్తలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి. 'శ్యామ్‌సింగరాయ్' దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ కథను బాలయ్య ఓకే చేశారనేది అందులో తొలి వార్త. బాలయ్యకోసం 'శ్యామ్ సింగరాయ్' తరహాలో పీరియాడిక్ నేపథ్యంతో రాహుల్ కథను తయారు చేశాడని, ఆ కథ బాలయ్యకు కూడా బాగా నచ్చడంతో ఆయన ప్రొసీడ్ అన్నారని, ప్రస్తుతం చేస్తున్న బాబీ సినిమా పూర్తవ్వగానే బాలయ్య ఈ సినిమా షూటింగ్‌లో పాల్గొంటారనేది ఆ వార్త సారాంశం. ఇక రెండో వార్త విషయానికొస్తే.. మోహన్‌బాబు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న భక్తిరసాత్మక చిత్రం 'కన్నప్ప'లో బాలయ్య కూడా భాగం కానున్నారట. ఇందులో ఇప్పటికే మోహన్‌లాల్, ప్రభాస్, శివరాజ్‌కుమార్ నటిస్తున్నారని చిత్రబృందం ప్రకటించింది. ఇప్పుడు వీరితోపాటు బాలయ్య కూడా నటించనున్నట్లు వార్తలు బలంగా వినిపిస్తున్నాయి. కథ రీత్యా ఇందులో శివుడు మారువేషంలో వచ్చి కన్నప్పని పరీక్షిస్తాడని సమాచారం. ఆ మారువేషంలో వచ్చే శివుడిగా బాలయ్య కనిపించనున్నారని తెలుస్తున్నది. మరి ఇందులో నిజానిజాలు తెలియాల్సివుంది.





# అంజలి అల్ట్రా స్టైలిష్ ఫొటోస్

# అబ్బాయి అంటే వీడిలా ఉండాలి!

తమ ప్రేమ, పెళ్లి గురించి సోషల్‌మీడియాతో పాటు పత్రికల్లో వచ్చే కథనాలకు ఎప్పటికప్పుడు వివరణ ఇస్తూ సందేహాలను నివృత్తి చేస్తున్నారు అగ్ర నాయకానాయికలు విజయ్ దేవరకొండ- రష్మిక మందన్న. ఈ జంట పెళ్లిపీటలెక్కబోతున్నారంటూ గత నెలలో జాతీయ మీడియాలో సైతం వార్తలొచ్చాయి. అయితే వాటిలో ఏమాత్రం నిజం లేదని వారిద్దరూ స్పష్టత నిచ్చారు.అయినా అభిమానులు మాత్రం సోషల్‌మీడియాలో ఏదో రకంగా నిజాన్ని రాబట్టాలని చూస్తున్నారు. వీరి బంధం గురించి పరోక్షంగా ప్రశ్నలడుగుతూ కాస్త ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. తాజాగా ఓ అభిమాని ట్విట్టర్ (ఎక్స్)లో పోస్ట్‌కు రష్మిక మందన్న స్పందించిన తీరు వైరల్‌గా మారింది. 'రష్మిక మందన్న భర్తగా వచ్చే అబ్బాయికి ఉండాల్సిన లక్షణాలేమిటి' అనే హెడ్డింగ్‌తో పోస్ట్ మొదలు పెట్టిన సదరు అభిమాని .. 'ఆమె భర్త 'వీడీ'లా ఉండాలి.





# వాటిపై నాకు అవగాహన శూన్యం

'నా కెరీర్‌లో 'ఆర్టికల్ 370' ఓ మరపురాని అనుభూతిని ఇచ్చిన సినిమా' అంటున్నారు ప్రియమణి. యామీ గౌతమ్‌తో కలిసి ఆమె నటించిన 'ఆర్టికల్ 370' చిత్రం ఈ నెల 23న విడుదలైంది. ప్రేక్షకుల్లో స్పందన కూడా బాగానే ఉందని టాక్. ఈ సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు ప్రియమణి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'నాకు చట్టం గురించి కానీ, రాజ్యాంగంలోని అంశాల గురించి కానీ అవగాహన శూన్యం.ఈ సినిమా ఆఫర్ రాగానే అసలు 'ఆర్టికల్ 370' అంటే ఏంటో తెలుసుకోవాలని ఒప్పుకున్నాను.

# భవానీ వార్డ్‌లో జరిగే కథ

గాయత్రీ గుప్తా, గణేష్ రెడ్డి, పూజా కేంద్రే, సాయిసతీష్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'భవానీ వార్డ్'. జీవీ నరసింహా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని కల్యాణ్ చక్రవర్తి, చంద్రకాంత్ సోలంకి నిర్మిస్తున్నారు. సోమవారం ఫస్ట్‌లుక్‌ను లాంచ్ చేశారు. దర్శకుడు మాట్లాడుతూ 'విభిన్న కథతో ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. చక్కటి వినోదంతో పాటు సెంటిమెంట్‌తో ఆకట్టుకుంటుంది' అన్నారు. తన పాత్ర భిన్న కోణాల్లో సాగుతుందని, అభినయానికి ఆస్కారం ఉన్న పాత్ర దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని గాయత్రీ గుప్తా చెప్పింది. ఈ సినిమా ద్వారా తనకు మళ్లీ నటుడిగా అవకాశమిచ్చారని, మంచి పాత్రను పోషించానని చిత్ర పీఆర్వో, నటుడు సాయి సతీష్ తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: అరవింద్ బి, సంగీతం: సోల్మోన్‌రాజ్,



# ప్రభుత్వం సహకారంతో ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తాం...

## ప్రపంచాన్ని మార్చడానికి మీరు ఉపయోగించగల అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్య... జగదీశ్వర్ గౌడ్



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

లక్ష్యం కోసం కనే కలలు కమ్మనివే,కానీ చేరుకునే మార్గంలో ముల్లుంటాయి భయపడి ఆగిపోతే జీవితం ఎడారి దాటి వెళ్లగలిగితే విద్యార్థి జీవితం పూలవనం అవుతుందని శేర్లింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ సూచించారు. పరీక్షలు వ్రాసే విద్యార్థులు ఒత్తిడిని అధిగమించి తల్లిదండ్రుల ఆశయాలను, ఆలోచనలను గౌరవించి,విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులకు కన్న ఊరికి మంచి పేరు వచ్చేవిధంగా ముందుకు సాగాలని కోరారు.అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన సైన్స్ ఫేర్ ను బుధవారం జగదీశ్వర్ గౌడ్ ప్రారంభించారు. వచ్చే నెలలో ప్రారంభం అయ్యే పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు భారతీయ హై స్కూల్ మరియు ప్రభుత్వ పాఠశాలలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పట్వారీ శశిధర్ ఏరాటు చేసిన పరీక్ష పాడ్స్,స్టేషనరీని విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధా పద్మజ, స్థానిక నాయకులు నల్ల సంజీవ రెడ్డి, కృష్ణ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు మారెళ్ళ శ్రీనివాసరావు, దుర్గేష్ ,రెహమాన్, శివ,నవాజ్, సయ్యద్,రఫీ, లోకేష్,అబ్దుల్, రాజా, బాలు,నారాయణ, తిరుపతయ్య అరుణ,సుజాత తదితరులు పాల్గొన్నారు..

## బేటి బచావో బేటి హటావో కార్యక్రమం



**అక్షిత న్యూస్ మాడుగుల పల్లి:**

మండల కేంద్రంలో ప్రైవేట్ నవోదయ హై స్కూల్ నందు బేటి బచావో బేటి పటావు కార్యక్రమాన్ని ఉద్దేశించి సిడిపిఓ చంద్రకళ మాట్లాడుతూ బాలికలకు చదువుపై ఆసక్తిగా ఉండాలని బాల్యవివాహాలు చేయకూడదని 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహం చేసుకోవాలని ఉన్నత చదువులు చదివి ఆత్మ ధైర్యంతో ఉండాలని ఆపదలో ఉన్న వారు ఎవరైనా టోల్ ఫ్రీ నెంబర్ 100 ,1098,181 ఈ నెంబర్లకు కాల్ చేసి వారికి ఫిర్యాదు చేయడం ద్వారా తక్షణమే వారికి ప్రభుత్వం ద్వారా కావాల్సిన సాయం అందుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ చిలుముల నర్సిరెడ్డి, కరస్పాండెంట్ రేణుక, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి, రజిని, అంగన్వాడి టీచర్స్ సుశీల, మరియమ్మ, అరుణ శ్రీ, ఆశా వర్కర్లు పుష్ప ,జ్యోతి బాలికలు పాల్గొన్నారు.

## ఘనంగా జర్నలిస్టు జన్మదిన వేడుకలు



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండల జర్నలిస్టు,శ్రీ చెన్నకేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ లవణం ఉపేందర్ జన్మదిన వేడుకలు బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు కణతాల శశిధర్ రెడ్డి,ఎండి తఖియోద్దిన్, కొండ మల్లేశం గౌడ్,శివరాత్రి రమేష్,జినుకల శ్రీనివాస్,కుకుడాల మహేందర్ రెడ్డి,నాయకులు కూనూరు ముత్తయ్య పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి.

### జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్.



**సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:**

మోతె మండలం జాతీయ రహదారిపై ఆటోను ఆర్టీసీ బస్సు ఢీకొట్టిన సంఘటనలో ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను జిల్లా ఎస్.పి. రాహుల్ హేగ్డే తో కలసి పరామర్శించారు. ఈ సందర్బంగా కలెక్టర్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జరిగిన ప్రమాదంలో నలుగురు చనిపోగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా హైద్రాబాద్ కి మెరుగైన వైద్యం కోసం పంపించడం జరిగిందని మరో ఆరుగురికి ఏరియా ఆస్పత్రి నందు చికిత్స పొందుతున్నారని తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవాలందలని అందుతున్న వైద్య సేవలు, వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## ఖమ్మం టౌన్ లో తన పర్యటనలో భాగంగా ట్రాఫిక్ ఆంక్షలు విధించవద్దన్న తుమ్మల

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం టౌన్ లో తన పర్యటనలో భాగంగా ట్రాఫిక్ ఆంక్షలు విధించవద్దని సాధారణ ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆదేశించారు. ఖమ్మం ఎసిపి రమణమూర్తి ఖమ్మం ట్రాఫిక్ ఏసీపి శ్రీనివాసులు ట్రాఫిక్ సిఐలు మోహన్ బాబు తదితరులు ఉన్నారు.



## పురాతన దేవాలయ అభివృద్ధి పనులను అడ్డుకుని ప్రజలు మనోభావాలు దెబ్బతీయకండి ...మాధవరం కృష్ణారావు.



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

పురాతన దేవాలయ అభివృద్ధి పనులను అడ్డుకుని ప్రజలు మనోభావాలు దెబ్బతీయొద్దని కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు సూచించారు. కూకట్పల్లిలోని ప్రశాంత్ నగర్ లో గల దయార్ గూడా వాసులు పునర్నిర్మిస్తున్న చిత్తారమ్మ దేవాలయం పనులకు సంబంధించి ఐడిపిఎల్ సంస్థకు సంబంధించిన వారు అభ్యంతరం తెలుపగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మంగళవారం సంఘటన స్థలానికి వెళ్లారు. దాదాపు 100 సంవత్సరాలనుంచి ఇక్కడ ఈ దేవాలయం ఉందని ఇది కేవలం బఫర్ జోన్ లోనే ఉందని అన్ని పరిశీలించుకోవచ్చని వారికి సూచించారు. పురాతన దేవాలయ అభివృద్ధి పనులను అడ్డుకుని ప్రజలు మనోభావాలు దెబ్బతీయొద్దని వారికి సూచించారు. ఏదైనా ఇబ్బంది ఉన్న ఎడల తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘోర ప్రమాదం ముగ్గురు మృతి...



**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**

నంగునూరు మండలం రాంపూర్ క్రాసింగ్ నుండి బద్దిపడగ వెళ్లే దారిలో శ్రీనిధి రైస్ మిల్లు కోళ్ల ఫామ్ దగ్గర కారు బైకు ఢీకొని ముగ్గురు మృతి చెందగా మిగతా వారికి గాయాలయ్యాయి వారిని అంబులెన్స్ లో సిద్దిపేట గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించారు. మృతుల వివరాలు కట్టే రవి తండ్రి వీరయ్య 55 సంవత్సరాలు బద్దిపడగా వ్యక్తి ముక్కెర ఐలయ్య తండ్రి బొందయ్య నాగరాజుపల్లి వ్యక్తి, జక్కుల మమత భర్త అనిల్ 28 సంవత్సరాలు, దుద్దెడ వ్యక్తి మృతి చెందగా మిగతా వారు గాయాల పాలయ్యారు.

## బీసీలకు అండగా హస్తం...

### ఓబీసీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్ యాదవ్...



**జనగాం, అక్షిత ప్రతినిధి'**

అసెంబ్లీ ఎన్నికల్లో తనదైన ముద్ర వేసిన రాహుల్ గాంధీ నాయకత్వంలో లోక్ సభ ఎన్నికల్లో మరోసారి తన సత్తా చాటే ఎందుకు కాంగ్రెస్ సిద్ధమవుతుందని ఓబీసీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బుధవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన వారికి తొలి ప్రాధాన్యత ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని సాధారణ ప్రజల ప్రగతిని ఎజెండాగా చేసుకుని పని చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో నాడు నెహ్రూ చూపిన మార్గంలో ఇందిరాగాంధీ పయనించారని ఆ తర్వాత రాజీవ్ గాంధీ సంస్కరణలతో దేశాన్ని మరో మెట్టు ఎక్కించిన పీవీ నరసింహారావు ఈ దేశంలో గరీబుల జీవితాలను మార్చేందుకు ఎన్నో పథకాలను తీసుకువచ్చి అమలు చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ సొంతమని అన్నారు. మండల్ కమిషన్ సిఫార్సులను వ్యతిరేకించిన భారతీయ జనతా పార్టీ బీసీల గురించి వారి జీవిత అవసరాల గురించి పట్టించుకోలేదని బీసీలకు తమతో సమానంగా విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వారు ప్రయత్నించలేదు కానీ కాంగ్రెస్ స్థానిక నాయకత్వం నాటి నుండి నేటి వరకు ఎస్సీ ఎస్టీ బీసీల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఉద్యోగ పారిశ్రామిక రంగాల నుండి చట్టసభలలోకి సభ్యులను పంపే విషయంలో కూడా కాంగ్రెస్ పార్టీకి నాటి నుండి నేటి వరకు సాటి పోటీ లేనేలేదు అనేది చారిత్రక వాస్తవం అని అన్నారు.2024 లోక్ సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ జాతీయస్థాయిలో కుల గణన చేయాలని చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని దీని గురించి ఎప్పటినుంచో మాట్లాడుతూ ఉందని ఏ కులం వారు ఎంతమందో తెలిస్తే వారికి ప్రభుత్వ పరంగా ఏ ఏ సౌకర్యాలు మినహాయింపులు ఇవ్వాలో తెలుస్తుందని అందుకే గెలుపు ఓటములతో సంబంధం లేకుండా మొన్నటి ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కూడా కుల గణన విజయాన్ని రాహుల్ గాంధీ బాహాటంగా చెప్పారని అయితే కుల గణన బీసీలకు మేలు జరిగేలా అత్యంత కీలక అంశాన్ని భారతీయ జనతా పార్టీ వ్యతిరేకిస్తుందని కుల గణన వద్దని సుప్రీంకోర్టుకు పిటిషన్ కూడా ఇచ్చిందని ఈ దేశంలో కుల గణన చేయడం వలన అత్యంత వెనుకబడిన కులాలతో పాటు ప్రజలందరి మధ్య మరింత సోదర భావం పెంచేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. అంతేకాదు చట్టసభలకు బీసీలను పంపే విషయంలో కాంగ్రెస్ పార్టీ అందరికంటే ముందుందని తమిళనాడు నుండి జమ్మూ కాశ్మీర్ వరకు అన్ని కులాల ప్రజలను సమున్నత దృష్టితో చూస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని ఎస్సీ ఎస్టీ ఓబీసీలను ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని పేర్కొన్నారు. 1950లోనే కాంగ్రెస్ పార్టీ మధ్య భారత్ నుండి తొలిసారిగా జైపాల్ సింగ్ అనే ఆదివాసీ నాయకుడిని కేంద్ర ప్రభుత్వం మంత్రివర్గంలోకి తీసుకుందని భూ సంస్కరణల ద్వారా పేదలకు భూములు దక్కేలా చేసిందని బ్యాంకుల జాతీయకరణ ద్వారా బ్యాంకుల సేవలు అత్యంత పేదలైన బీసీ ఎస్సీ ఎస్టీలకు చెంతకు చేర్చిందని ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా వారికి అవకాశాలు ఇస్తూ వస్తున్న పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో తమదైన ముద్ర వేసిన రాహుల్ గాంధీ నాయకత్వంలో లోక్ సభ ఎన్నికలలో మరోసారి తన సత్తా సాటేందుకు సిద్ధమవుతుందని తెలంగాణ రాష్ట్రంలో 17 లోక్ సభ స్థానాలకు అను 14 స్థానాలు గెలుచుకునే విధంగా ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని అందులో భాగంగానే బీసీలకే ఈసారి ఎక్కువ లోక్ సభ స్థానాలు కేటాయించే ఆలోచనలు పార్టీలో ఉన్నాయని ప్రభుత్వపరంగా పార్టీ పరంగా కాంగ్రెస్ పార్టీ బీసీ అభ్యున్నతికే పెద్దపీట వేస్తుందని ఓబీసీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్ పేర్కొన్నారు.

## మృతుని కుటుంబానికి పరుపాటీ శ్రీనివాస్ రెడ్డి బియ్యం వితరణ

**అక్షిత న్యూస్ రాయపర్తి**

మైలారం గ్రామానికి చెందిన శ్రీనివాస్ ఆటో నడుపుతూ జీవనాన్ని సాగించేవాడు ఆటో కిరాయి కి వెళ్ళి స్వగ్రామమైన మైలారం వస్తుండగా హెచ్ పి గ్యాస్ గోదాం ముందు ఆటోను ఆర్టీసీ బస్సు బలంగా డీకొట్టడంతో ఆటో రెండు ముక్కలై గూడెల్లి శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందాడు. గుర్తుని కుటుంబానికి అదే గ్రామానికి చెందిన ఎస్ ఆర్ ఆర్ కన్స్ట్రక్షన్ అధినేత పరుపాటీ శ్రీనివాస్ రెడ్డి క్వింటా బియ్యం అందజేశారు. పేదరి కంతో ఉన్న ఈ కుటుంబానికి థాతలు ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందజేసి కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన అన్నారు.



## దుండిగల్ తండా టూ లో కొత్త పైప్ లైన్‌తో మంచినీటి సౌకర్యం...

### 2000 మీటర్ల పైప్ లైన్ ఇచ్చేందుకు ముందుకు వచ్చిన రాంమ్ కి కంపెనీ..

### రాంమ్ కి యజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేసిన కౌన్సిలర్ శంకర్ చౌహాన్ నాయక్...

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ పురపాలక పరిధి దుండిగల్ తాండా టూ లో మంచినీటి కష్టాలు ఇక తప్పినట్లే అని కౌన్సిలర్ శంకర్ చౌహాన్ నాయక్ అన్నారు.దశాబ్దాలుగా మంచినీటి ఫైప్ లైన్ సక్రమంగా లేక ఎప్పుడో పురాతన పైప్ లైన్ ద్వారా చాలని మంచినీరు సౌకర్యాలతో 27వ వార్డు పరిధిలోని తాండ 2 ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు ఈ విషయమై 27వ వార్డు కౌన్సిలర్ శంకర్ నాయక్ ప్రత్యేక చొరవ చూపారు..రాంకీ కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి ఫైప్ లైన్ కు సహకరించాలని కోరాగ వెంటనే స్పందించినా రాంకీ యాజమాన్యం కౌన్సిలర్ శంకర్ చౌహాన్ నాయక్ కోరగా. 2000వేల మీటర్లు ఫైప్ లైన్ ఇచ్చేందుకు ముందుకు వచ్చారు కొత్త పైప్?లైన్ ఏర్పాటుతో మంచి నీటి సౌకర్యం కల్పించేందుకు ఇటీవలే హెచ్ఎంటి వెల్ఫేర్ అసోసియేషన్ వారితో గౌరవ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సమక్షంలో తాండకు నీళ్లు ఇవ్వాల్సిందిగా. చర్చలు జరిపారు అందుకు హెచ్ఎంటి సొసైటీ సైతం మంచి నీళ్లు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు అందులో భాగంగా ఫైప్ లైన్ లు మార్చుకుని తండాలకు సక్రమంగా నీరు అందేలా చూస్తామని. కౌన్సిలర్ శంకర్ చౌహాన్ నాయక్ ఆశ భావం వ్యక్తం చేశారు త్వరలో తాండలో నీటి సమస్య నుండి బయట పడుతాం అన్నారు. ఈ కార్యక్రమంలో రాంకీ ఫౌండేషన్ కమర్షియల్ హెడ్ సురేందర్ రెడ్డి, చక్రవర్తి హెచ్ఆర్ హెడ్,మహేందర్ బాబు మేనేజర్ సిఎస్ఆర్, సీనియర్ నాయకులు రవీందర్ నాయక్, వార్డ్ ప్రెసిడెంట్ అమర్ సింగ్, ప్రేమ్ సింగ్,, నరేందర్, శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు..



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073



www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

గురువారం, 29 ఫిబ్రవరి 2024 పేజీలు : 8


## రావులపెంటలో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం



వార్త 8లో

# పల్లెల్లో పడకేసిన పారిశుద్ధ్యం

- పట్టించుకోని అధికారులు, పంచాయతీ సిబ్బంది
- జ్వరాలతో అల్లాడుతున్న గ్రామీణులు
- మందు బిళ్లలతో సరిపెడుతున్న వైద్యసిబ్బంది
- ఆర్ఎంపీలను ఆశ్రయిస్తున్న రోగులు
- నకిలీ మెడికల్ షాపులను బంద్ చేయాలి








వార్త 2లో

**అక్షిత న్యూస్, మాడుగుల పల్లి:**

పారిశుధ్యం పల్లెల్లో పడకేసింది. పల్లెలు సీజనల్ వ్యాధులకు ఆలవాలంగా నిలుస్తున్నాయి. గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించడంతో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. మరీముఖ్యంగా విషజ్వరాలతో ప్రజలు అల్లాడుతున్నారు. మురికి గుంటలను దోమలు ఆవాసంగా చేసుకుంటున్నాయి.



## విశ్వకర్మ పథకంపై ప్రజలకు అవగాహన పెంచాలి

వార్త 8లో



## బిజెహెచ్ పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చందు

వార్త 8లో



వార్త 2లో

## సాధారణ ప్రసవాలను పెంచే దిశగా ప్రణాళికాబద్ధ చర్యలు చేపట్టాలి

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



బల్దియా అదనపు కమీషనర్ అనిసూర్ రషీద్ మార్చి 3 న పల్స్ పోలియో కార్యక్రమం.

**వరంగల్, అక్షిత బ్యూరో:**

పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్ అన్నారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హల్ లో పోల్స్ పోలియో నిర్వహణ, ఏర్పాట్ల పై ...మిగతా 2లో



## అంతక్రియల్లో పాల్గొన్న జనగామ ఎమ్మెల్యే పల్లా

వార్త 8లో

# పల్లెల్లో పడకేసిన పారిశుద్ధ్యం

**పట్టించుకోని అధికారులు, పంచాయతీ సిబ్బంది**

**జ్వరాలతో అల్లాడుతున్న గ్రామీణులు**

**మందు బిళ్లలతో సరిపెడుతున్న వైద్యసిబ్బంది**


**ఆర్ఎంపీలను ఆశ్రయిస్తున్న రోగులు**

**నకిలీ మెడికల్ షాపులను బంద్ చేయాలి**



**అక్షిత న్యూస్, మాడుగుల పల్లి:**

పారిశుధ్యం పల్లెల్లో పడకేసింది. పల్లెలు సీజనల్ వ్యాధులకు ఆలవాలంగా నిలుస్తున్నాయి. గ్రామాల్లో పారిశుధ్యం లోపించడంతో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. మరీముఖ్యంగా విషజ్వరాలతో ప్రజలు అల్లాడుతున్నారు. మురికి గుంటలను దోమలు ఆవాసంగా చేసుకుంటున్నాయి. రాత్రి అయ్యిందంటే చాలు దోమల మోత మోగుతోంది. వాటి కాటు వల్ల ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. జ్వరాలతో గ్రామాలకు గ్రామాలే తల్లడిల్లుతున్నా, అధికారులకు మాత్రం ఏమీ పట్టడంలేదు. తూతూమంత్రంగా గ్రామాలను సందర్శిస్తూ తమ పని అయిపోయిందన్నట్లు వ్యవహరిస్తున్నారు. మాడుగులపల్లి, మండలంలో అన్ని గ్రామాలకు ప్రభుత్వ వైద్య సిబ్బంది సరిగా రావడం లేదు. ఒకవేళ వచ్చినా మందు బిళ్లలతో సరిపెడుతున్నారు. దీంతో జ్వరాలు తగ్గకపోవడంతో ప్రజలు ప్రైవేటు వైద్యులు, ఆర్ఎంపీలను ఆశ్రయిస్తున్నారు. ఇందుగుల గ్రామం అంతా విష జ్వరాలతో బాధపడుతూ చికెన్ గున్యా అని ఆర్ఎంపీ వైద్యులు చెప్పి ఆ ట్రీట్మెంట్ ఆర్ఎంపీ వైద్యం చేస్తున్నారు. నెలలు గడుస్తున్నా కానీ వ్యాధి తగ్గకపోవడం లేదని ప్రజలు వాపోతున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు పట్టించుకుని మాడుగులపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. అలానే నకిలీ ఆర్ఎంపి వైద్యం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు. మాడుగులపల్లి, కుక్కడం, బొమ్మకల్, తోపుచర్ల గ్రామాలలో మెడికల్ షాపులలో లైసెన్సులు లేకుండా వారి ఇష్టానుసారంగా వైద్యం చేస్తూ, మందులు అమ్మడం జరుగుతుందని పలుమార్లు పై అధికారులకు తెలియజేసిన కూడా లాభం లేకపోవడం ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇది ఇలా ఉండగా రక్త పరీక్షలు చేస్తేనే ఏ వ్యాధి ఉందో తెలుస్తది అంటూ ఆర్ఎంపీలే రక్త పరీక్షలకు రాస్తూ మండల




కేంద్రంలో ఉన్నటువంటి రెండు రక్త పరీక్ష కేంద్రాల్లో చేయిస్తూ వాటికి తగిన మందులు ఇవే అంటూ వారికి ఇష్టం వచ్చిన కంపెనీలు తక్కువ రేటుతో ఎంఆర్పి ఎక్కువ ఉండే మందులు ఇస్తూ వారి ఇష్టానుసారంగా రేట్లు వేస్తూ ప్రజల వద్ద నుంచి డబ్బులు దండుకుంటున్నారు. ఇప్పటికైనా మండలంలో ఉన్నటువంటి మెడికల్ షాప్ లో నకిలీ ఆర్ఎంపీలను ఉన్నతాధికారులు గుర్తించి వారికి అర్హత ఉందో లేదో పర్మిషన్లు ఉన్నాయో లేవో చూసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడకుండా చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

ఆరోగ్య అధికారులు బల్దియా సిబ్బంది తో ఏర్పాటు చేసిన సమావేశం లో అదనపు కమీషనర్, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు హాజరై అవగాహన కలిగించారు. ఈ సందర్భం గా అదనపు కమీషనర్ మాట్లాడు తూ అధికారులు,సిబ్బంది సమన్వయం తో పనిచేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయ వంతం చేయాల్సిన అవసరం ఉందని, మార్చి 3 వ తేదీన నిర్వహించే కార్యక్రమం లో బల్దియా వ్యాప్తం గా ఉన్న 0-5 సం.చిన్నారులందరికీ పోలియో వాక్సి నేషన్ జరిగేలా చూడాలని ఇందుకోసం వివిధ ప్రచార మాధ్యమాలు, స్వచ్ఛ ఆటో ల ద్వారా విస్తృత ప్రచారం చేయించాలని అన్నారు. అంతకు ముందు ఆరోగ్య శాఖ ఉన్నతా దికారులు పల్స్ పోలియో నిర్వహణ ఏర్పాట్ల పై వివరణ ఇస్తూ 0-5 సం.ల లోపు చిన్నారులు 36101 మంది ఉన్నారని వారికి 159 బూత్ లలో,9 ప్రజారవాణా జరిగే ప్రాంతాల్లో, 10 మొబైల్ బృందాల ద్వారా 636 మంది వాక్సినేటర్లు 16 రూట్ లలో 47 హై రిస్క్ ప్రాంతాలైన ఇటుక బట్టి లో పనిచేస్తున్న వారి పిల్లలు,సంచార జాతుల పిల్లలకు కూడా వాక్సినేషన్ చేస్తారని,వరంగల్ నగరం లోని 8 యు పి ఎస్ లలో 8352 మంది చిన్నారులు ఉన్నారని ఇందులో 3521 మంది పిల్లలు హై రిస్క్ ప్రాంతాల్లో ఉన్నారని,హన్మకొండ ప్రాంతం లో 136 పోలియో బూత్ లు ఏర్పాటు చేసి వాక్సినేషన్ చేస్తున్నట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజేష్,డిప్యూటీ డిఎం హెచ్ ఓ డా.గోపాల్ రావు, సర్వేలేన్స్ మెడికల్ ఆఫీసర్ డా.ప్రశాంత్, వరంగల్ జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ కు శంకుస్థాపన చేసిన పొంగులేటి

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం మహ్మదాపురంలో రూ. 5 కోట్ల వ్యయంతో నిర్మించనున్న గిరిజన మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణ పనులకు రాష్ట్ర రెవిన్యూ హౌజింగ్ సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశారు.అనంతరం తిరుమలాయపాలెం మండల కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ పథకం 30 మంది లబ్ధిదారులకు మంత్రి వర్యులు చెక్కుల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలేక్టర్ విపి గౌతమ్ మండల అధికారులు ప్రజాప్రతినిధులు ఉన్నారు.



# సాధారణ ప్రసవాలను పెంచే దిశగా ప్రణాళికాబద్ధ చర్యలు చేపట్టాలి

## -జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లాలో సాధారణ ప్రసవాలను పెంచే దిశగా ప్రణాళికాబద్ధ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు.బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సాధారణ ప్రసవాల పెంపుపై వైద్యాధికారులు ప్రయివేటు ఆసుపత్రుల గైనకాలజీ డాక్టర్లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సాధారణ ప్రసవాల శాతం పెంచేలా ప్రణాళికాబద్ధ చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాలో 56 ప్రయివేటు ఆసుపత్రుల్లో 2023 సంవత్సరంలో 10,024 ప్రసవాలు జరగగా ఇందులో 7,748 (77.29%) సి సెక్షన్ ఆపరేషన్‌తో జరగగా 2315 (23.09%) మాత్రమే సాధారణ ప్రసవాలు జరిగాయి. ప్రయివేటు ఆసుపత్రుల్లో 80 శాతం వరకు సి సెక్షన్ ఆపరేషన్ల ద్వారా ప్రసవాలు జరుగుతున్నట్లు ప్రత్యేక కార్యాచరణతో సాధారణ ప్రసవాలు పెంచే దిశగా చర్యలు చేపట్టాలన్నారు.ఈ దిశగా ప్రయివేటు ఆసుపత్రులకు ఎదురవుతున్న సమస్యలపై దృష్టి పెట్టి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టి సాధారణ ప్రసవాలు చేపట్టేలా, ప్రభుత్వ యంత్రాంగం తరఫున వారికి సహకరించాలన్నారు.జిల్లాలో సాధారణ ప్రసవాలు పెంపొందించే దిశగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, ప్రైవేట్ ఆసుపత్రిలో సైతం సాధారణ ప్రసవాలు జరిగే విధంగా కృషి చేయాలని కలెక్టర్ కోరారు.అధికంగా సీజెరియన్ ఆపరేషన్ నిర్వహించడాన్ని సమర్ధించమని కలెక్టర్ స్పష్టం చేశారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పసి పిల్లల ఆరోగ్యానికి, రోగనిరోధక శక్తిని పెంపొందించేందుకు ప్రసవించిన తర్వాత మొదటి గంట సమయంలో అందించే ముర్రె పాలు కీలక పాత్ర పోషిస్తాయని, అధికంగా సీజెరియన్ ఆపరేషన్ జరగడం వల్ల కేవలం 36 శాతం పిల్లలకు మాత్రమే ముర్రే పాలు అందుతున్నాయని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. సాధారణ ప్రసవం చేసే అవకాశం ఉన్నప్పటికీ చిన్న చిన్న కారణాలు చూపుతూ సిజేరియన్ ఆపరేషన్ల వైపు వెళుతున్నారని, వీటిపై దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. జిల్లాలో జరిగే ప్రతి సీజెరియన్ ఆపరేషన్ సంబంధించి సమగ్ర వివరాలు, నివేదిక సమర్పించాలని ప్రతి నివేదికను ఆడిట్ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. గర్భం దాల్చింది మొదలు పరీక్షల కొరకు వైద్యుల పర్యవేక్షణలో వుంటారని ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య స్థితిని పరీక్షిస్తూ సాధారణ ప్రసవం ప్రయోజనాలు సి సెక్షన్ ఆపరేషన్ల వల్ల కలిగే అనర్థాలపై గర్భిణీకి గర్భిణీ కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలో గర్భిణిల వివరాలు వైద్య శాఖ దగ్గర వుంటాయని వాటి ప్రకారం చెకప్ ఏ రోజున చేయాల్సివుంది చేయించుకున్నారా లేదా అనేది ప్రతి గర్భిణీ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఇడిడి ప్రకారం ప్రతి రోజు ఎంతమంది వున్నారు, వారి ఆరోగ్య పరిస్థితిని గమనించాలని సరైన సమయంలో ఆసుపత్రికి వచ్చేలా చూడాలని అన్నారు. 12 ఆసుపత్రులలో ఎక్కువగా సిజేరియన్ కాన్పులు జరగడం గమనించిడం జరిగినదని, దీనిపై వివరణ ఇవ్వాల్సిందిగా ఆసుపత్రుల యాజమాన్యాలను కలెక్టర్ తెలిపారు.సాధారణ ప్రసవాల శాతం పెరగని ఆస్పత్రులపై తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ఈ సమీక్షలో జిల్లా వైద్య, ఆరోగ్యాధికారి డా.సుబ్బారావు జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎల్.కిరణ్ ఆర్.ఎం.ఓ రాంబాబు, డా?బాబు రత్నాకర్ డా.రాధిక ప్రయివేటు ఆసుపత్రుల గైనకాలజిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల డివిజన్ల వారిగా నివేదికలను సమర్పించండి

నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

వేసవి లో నీటి ఎద్దడి నివారణకు పటిష్ట ప్రణాళికలు.

వర్షాకాలనికి ముందు నగరంలోని ప్రధాన నాలాల పూడికతీత పూర్తయ్యేలా చర్యలు.



**వరంగల్, అక్షిత బ్యూరో:**

బల్దియా వ్యాప్తంగా ఉన్న 66 డివిజన్ లలో సాధారణ నిధులు (జీ ఎఫ్) ఎస్ సి సబ్ ప్లాన్, పట్టణ ప్రగతి నిధులు, ముఖ్యమంత్రి హామీ నిధులు (సి ఎం ఏ) 15వ ఫైనాన్స్ నిధుల క్రింద 2020-21 సంవత్సరం మే నెల నుండి ఇప్పటివరకు పూర్తి చేసిన, కొనసాగుతున్న అభివృద్ధి పనుల వివరాలతో కూడిన నివేదికను డివిజన్ ల వారి గా వెంటనే సమర్పించాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. మంగళవా రం బల్దియా ప్రధాన కార్యాలయం లో ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ పాల్గొని పలు పథకాల క్రింద మే 2021 నుండి 66 డివిజన్లలో చేసిన అభివృద్ధి పనుల నివేదిక, వేసవి పటిష్ట ప్రణాళిక, నాలాల పూడికతీత పై సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూవేసవి లో నీటి ఎద్దడి నివారణకు పటిష్ట ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. ప్రధాన నాలాలైన భద్రకాళి, వడ్డేపల్లి నాళాలు, రాంనగర్, గుండ్ల సింగారం దర్గా, బట్టుపల్లి ప్రాంతాలలో అంతర్గత మురుగునీటి కాలువలకు సంబంధించిన టెండర్ ప్రక్రియ త్వరగా పూర్తిచేసి పనులను చేపట్టి వర్షాకాలం ప్రారంభం లోగా పూర్తి చేయాలని అన్నారు.సమ్మర్ యాక్షన్ లో ప్లాన్ లో భాగం గా బల్దియా వ్యాప్తంగా ఉన్న అన్ని ఆవాసాలకు నీటిని అందించేలా చర్యలు చేపట్టి లీకేజీలు, మరమ్మత్తు పనుల కు వార్షిక నిర్వహణ (అన్యువల్ మెంటేనెన్స్) ను మార్చి నుండి చేపట్టాలని, వేసవి లో నీటి ఎద్దడిని ఎదుర్కోవడానికి 66 డివిజన్ లలోని అన్ని ఆవాసాలకు నీరు అందించేలా ప్రధానంగా మురికివాడలు సలాం ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సాధించి త్రాగునీరు అందించేలా చూడాలని, నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక ట్యాంకర్ల ద్వారా ఫ్లషింగ్ చేసి నీటిని అందించాలని అన్నారు. నీటి సరఫరకు సంబంధించి మంజూరైన 40 లక్షల అభివృద్ధిముంపు పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. బల్దియా ఇంజనీరింగ్ అధికారులు సమన్వయం తో క్షేత్రస్థాయిలో పర్యటించి 2023 సం.లో 2217 లీకేజీ లను గుర్తించి 1649 లీకేజీల అరికట్టడం జరిగిందని, నూతనం గా ఉత్పన్నమైన లీకేజీ లను అరికట్టాల్సి ఉందని ఈ సందర్భంగా మేయర్ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, ఈ ఈ లు బి ఎల్ శ్రీనివాస రావు, రాజయ్య ,శ్రీనివాస్ డీ ఈ లు సంతోష్ బాబు, సారంగం, రవికిరణ్ రవీందర్, ఏ ఈలు తదితరులు పాల్గొన్నారు.

# బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నేరేటి మల్లేష్ నియామకం



**మునుగోడు ,అక్షిత ప్రతినిధి:**

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా మునుగోడు మండలం సింగారం గ్రామానికి చెందిన నేరటి మల్లేష్ యాదవ్ ని నియమించినట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు గండిచెర్వు వెంకన్న గౌడ్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గండిచెర్వు వెంకన్న గౌడ్ మాట్లాడుతూ కుల గణన తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించడం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి , రాష్ట్ర మంత్రి వర్గానికి, శాసన సభ్యులకు అందరికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. కులగణన చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన విధముగా కాంగ్రెస్ పార్టీ మాట నిలుపుకున్నదని, కులగణన పూర్తి చేసిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకి 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే దేశ వ్యాప్తంగా కులగణన నిర్వహిస్తామని రాహుల్ గాంధీ కి చెప్పడం జరిగిందని, బీసీ లకి చట్ట సభల్లో రిజర్వేషన్లు కూడా కల్పిస్తామని చెప్పడం జరిగిందని ప్రస్తుతం జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలంతా కాంగ్రెస్ పార్టీ కి సంపూర్ణ మద్దతు ఇచ్చి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సునీల్ సులేమాన్, నాగరాజు, సైదులు, మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ డివిజన్లో దోమల బెడదకు నివారణ చర్యలు చేపట్టండి

## మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



**మియాపూర్ అక్షిత ప్రతినిధి..**

లిమియాపూర్ డివిజన్ పరిధిలోని పటేల్ చెరువులో గుర్రపు డెక్క లోలగింపు పనులను జిహెచ్ఎంసి ఎంటమాలజీ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఈ సందర్బంగా కార్పొరేటర్ శ్రీ ఉప్పలపాటి శ్రీకాంత్ గారు మాట్లాడుతూ దోమల బెడద ఎక్కువకగా వున్నందువలన డివిజన్ పరిధిలోని పలు కాలనీల వాసులు సమస్యను మా దృష్టికి తీసుకురావడం వల్లన ఈ రోజు పటేల్ చెరువు లో గుర్రపు డెక్క తొలగింపు పనులను ప్రారంభించి, జిహెచ్ఎంసి ఎంటమాలజీ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి పరిశీలించడం జరిగినది అని, డివిజన్ పరిధిలోని పలు చెరువులలో త్వరలోనే తొలగింపు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించడం జరిగినది, మియాపూర్ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి చెరువులలో,గుర్రపు డెక్క తోలగింగిపు పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఏ,ఈ గణేష్, స్థానిక నాయకుల పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పై కేసు నమోదు

**అక్షిత న్యూస్ మాడుగుల పల్లి:**

ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్నా ట్రాక్టర్ పై కేసు నమోదు చేసిన ఘటన మాడ్గులపల్లి మండల కేంద్రం లో జరిగింది ఎస్సై క్రైగూరి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం ఆగమోత్కూర్ గ్రామ శివారు వాగులో అక్రమంగా ఇసుక లోడ్ చేస్తున్న %ఝా 05ాా=% 1928 నెంబర్ గల ట్రాక్టర్ తనిఖీ చెయ్యగా ఏలాంటి అనుమతి పత్రాలు లేకపోవడం వల్ల ట్రాక్టర్ డ్రైవర్ బొడ్డు సాయికుమార్ తన యెక్క ట్రాక్టర్ లో అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారు అని తెలిసి స్టేషన్ కి తీసుకొచ్చి కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్టు ఎస్సై నరేష్ తెలిపారు.



# ఘనంగా జర్నలిస్టు జన్మదిన వేడుకలు

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండల జర్నలిస్టు,శ్రీ చెన్నకేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ లవణం ఉపేందర్ జన్మదిన వేడుకలు బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు కణతాల శశిధర్ రెడ్డి,ఎండి తఖియోద్దిన్,శివరాత్రి రమేష్,జినుకల శ్రీనివాస్,కుకుడాల మహేందర్ రెడ్డి,నాయకులు కూనూరు ముత్తయ్య పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



# మండల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా





## ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ మండల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య అన్నారు. బుధవారం పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆర్డీవో సూర్యనారాయణ అధ్యక్షతన ఎంపీపీగా మల్లెల రాణిని అధికారికంగా ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెను ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి కృష్ణకుమారి శేషు, కోదాడ పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వరప్రసాద్ రెడ్డి, సాదినేని అప్పారావు, ఈర్ల సీతారాంరెడ్డి, ఎంపీటీసీలు హిమబిందు సుమన్ రెడ్డి, క్రాంతి కుమార్, కలకొండ సౌజన్య బాలకృష్ణ, ఎంపీడీవో వెంకటేశ్వరరావు , లిక్కీ గురవమ్మ వెంకటయ్య, అమరనాయిని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# నేలకొండపల్లిలో ఘనంగా టైలర్స్ డే



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

నేలకొండపల్లి మండల కేంద్రంలో నేషనల్ టైలర్స్ డే సందర్భంగా నవ భారత్ టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సీట్లు పంచి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ విశ్వనాధం వైస్ ప్రెసిడెంట్ తుమ్మ వెంకట్రావ్ సెక్రెటరీ అప్పారావు మురళీ దాదా మియా సుబ్బా రావు ఎల్లేష్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# వసుదానా ఫెర్టిలిట, స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే...





**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ పురపాలక పరిధి డి. పోచంపల్లి సారెగూడెంలో నూతనంగా ఏర్పాటు చేసిన వసుధారా ఫెర్టిలిటీ %డ% స్పెషాలిటీ హాస్పిటల్ ను ఎమ్మెల్యే బుధవారం. కేపీ. వివేకానంద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ ఫెర్టిలిటీ హాస్పిటల్ ల ఏర్పాటుతో సంతానలేమి సమస్యకు పరిష్కారం లభిస్తుందని, పిల్లలు లేని తల్లిదండ్రులు ఈ ఫెర్టిలిటీ హాస్పిటల్ లను వినియోగించుకొని తల్లిదండ్రులు కావాలనే తమ కోరికను నెరవేర్చుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అమరం గోపాల్ రెడ్డి, సాయి యాదవ్, దుండిగల్ మండలం బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కొల్తూరి మల్లేష్, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, శ్రీశైలం ముదిరాజ్, హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ ఎస్. వసుధాన, డాక్టర్ బి. ధనుంజయ, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు...

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు...



**మేడ్చల్, అక్షిత బ్యూరో:**

కౌన్సిలర్. పీసరి బాలమణి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు. 17వ వార్డుల్లో మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే దేహంగా కృషి చేస్తామని అన్నారు. దుండిగల్ పురపాలక పరిది బౌరంపేట్17 వార్డులో 24 లక్షలు. తో కట్టమైసమ్మ నుండి మెయిన్ రోడ్డు వరకు సీసీ రోడ్డు, రజకుల స్మశానవాటిక కాంపౌండ్ 7 లక్షలు, భ్రమరాంబ ఆలయం నుండి నాసి యాదిరెడ్డి ఇంటివరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ 8 లక్షలతో అభివృద్ధి పనులు కౌన్సిలర్ శంబిపూర్ కృష్ణ చేతుల మీదుగా ప్రారంభించారు ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు గోనె మల్లారెడ్డి, సరుగారి సత్తిరెడ్డి,యాదయ్య, సురేందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి నర్సింహాచారి,సీతారాంరెడ్డి, జి సాయికృష్ణ,తలారి కృష్ణ కుమార్ కిట్టు సత్యనారాయణ, శ్రీనివాస్,శంకర్,శ్రీకాంత్, చింటు,నరేష్, రజక సంగం సభ్యులు, సత్తయ్య, రాజు, జీతయ్య, అశోక్, తదితరులు పాల్గొన్నారు...



# అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు.. ఎస్ ఐ అహ్మద్ అలీ

**చేర్యాల(దూల్మిట్ట),ఫిబ్రవరి 29 అక్షిత ప్రతినిధి:**

దూల్మిట్ట మండలం జాలపల్లి గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు కలసి రోడ్డు వేసి వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని, పక్క సమాచారం ప్రకారం తోనే స్థానిక మండల ఆర్ఐ ఐలయ్య, మరియు మద్దూరు ఎస్ ఐ యూనస్ అహ్మద్ అలీ సిబ్బందితో కలిసి వాగులో ఉన్న అట్టి బాటను జెసిబి తో తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా వాగుల నుండి ఇసుక తరలించినట్లయితే అట్టి వ్యక్తులపై వాహనాలపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మండల పరిధిలో ఎక్కడైనా అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్నట్లయితే వెంటనే పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# వైజ్ఞానిక ప్రదర్శనలు

## విద్యార్థుల్లో సామాజిక స్పృహ పెరుగుతుంది

## పిల్లలు కష్టపడకుండాఇష్టపడే విధంగా బోధనలు చేయాలి

## టెక్నో స్కూల్స్ బోధనలు ప్రశంసనీయం

## ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షుడు విద్య వెంకట్





**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

విద్యార్థుల్లో నెలకొన్న సామాజిక స్పృహను పెంపొందించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షుడు విద్య వెంకట్ అన్నారు. బుధవారం సత్యం టెక్నో స్కూల్ లో సైన్స్ ఫెయిర్ 2024 (వైజ్ఞానిక ప్రదర్శన) ను విద్య వెంకట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాల్స్ లలో పలు వైజ్ఞానిక ప్రదర్శనలు సత్యం టెక్నో స్కూల్ చైర్మన్ గుజ్జు సత్యం తోపాటు తిలకించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లల్లో సామాజిక స్పృహను పెంపొందించాలంటే సృజనాత్మకతను వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయన్నాని అన్నారు. విద్యా రంగంలో పోటీ కారణంగా కేవలం బట్టి చదువులకే పరిమితం కాకుండా సృజనాత్మకతను పెంపొందించే విధంగా పాఠాలు బోధిస్తే వారు భావి భారత పౌరులుగా తీర్చిదిద్ద గల శక్తి అధ్యాపక వర్గానికి ఉంటుందన్నారు. చిరుప్రాయంలోనే పిల్లలు కష్టపడి చదవకుండా ఇష్టపడి చదివే బోధనా రంగ వ్యవస్థ ఏర్పడాలన్నారు. తద్వారా పిల్లల చదువు సంస్కారం, సభ్యతతో ముందుకు సాగితే భావితరాలకు ఆదర్శ పౌరులు కాగలరని అన్నారు. సత్యం టెక్నో స్కూల్ చైర్మన్ గుజ్జు సత్యం మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులకు ఆదర్శనీయమైన బోధనతో పాటు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా క్రమశిక్షణ గల నైపుణ్యత అధ్యాపక వర్గంతో బోధనలు చేస్తున్నట్లు తెలిపారు. తమ పాఠశాలల్లో నిర్వహించే వైజ్ఞానిక ప్రదర్శనను తిలకించడానికి విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యక్షంగా పనితీరును అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు ప్రతి యేదాడి ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అరవింద టెక్నో స్కూల్స్ డైరెక్టర్ అరవింద్ బాబు, ప్రిన్సిపాల్ వెంకటేశం,కరస్పాండెంట్ సౌజన్య పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న బిజెపి నేత వడ్డేపల్లి రాజేశ్వరరావు



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కూకట్ పల్లిలోని ఎన్.ఆర్.సీ గార్డెన్ లో జరిగిన పుట్ట జయశ్రీ,సుకృత్ కుమార్ లపుత్రిక ఉష శ్రీ,ప్రణీత్ ల వివాహ శుభకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొని కొత్త జంటను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రామ్మోహన్,సతీష్,రమేష్, చంద్రారెడ్డి,బేతి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటరీ పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎంపీ నామ

## -కేంద్ర ప్రభుత్వానికి నామ విలువైన సూచనలు

## -కమిటీ చైర్మన్ ను సన్మానించిన ఎంపీ నామ

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

పార్లమెంటరీ కమిటీ హాలులో కమిటీ చైర్మన్ సంతోష్ కుమార్ గంగ్వార్ అధ్యక్షతన బుధవారం జరిగిన పార్లమెంటరీ పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ ఆఖరి సమావేశంలో కాగ్ అంశాలతో పాటు మహానగర్ టెలికాం లిమిటెడ్ ఎస్టేట్ మేనేజ్మెంట్ తదితర కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించి కేంద్ర ప్రభుత్వానికి పలు కీలక సూచనలు చేసినట్లు కమిటీ సభ్యులు బీఆర్ఎస్ పార్టీ లోక్ సభా పక్ష నేత ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు తెలిపారు. ఇప్పటి వరకు జరిగిన అన్ని కమిటీ సమావేశాల్లోనూ ఎన్నో ముఖ్య అంశాలపై చర్చించి కేంద్ర ప్రభుత్వానికి పలు



సూచనలు చేయగా ఆయా నివేదికలను పార్లమెంట్ కు సమర్పించడం జరిగిందని పేర్కొన్నారు. ఇది 17వ లోక్ సభకు ఆఖరి పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ సమావేశామని నామ తెలిపారు.ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ ను నామ నాగేశ్వరరావు శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో ఎంపీ నామ నాగేశ్వరరావు తో పాటు పలువురు కమిటీ సభ్యులు సంబంధిత ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన మాజీ ఉపసర్పంచ్ గౌసన్




**కోడంగల్,అక్షిత ప్రతినిధి :**

కొడంగల్ జిల్లా వికారాబాద్ 28 ఫిబ్రవరి 2018 నాయకుని తరపున షేక్ రోమన్ సాహిబ్ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా వాటర్ హౌస్ స్థాపనకు శ్రీకారం చుట్టారని, , కొడంగల్ మాజీ అధినేత దీనిని ప్రారంభించి మాట్లాడారు. షేక్ రోమన్ ప్రతి సంవత్సరం వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చల్లటి నీళ్లను ఏర్పాటు చేస్తూనే ఉంటారు.ఇతర సంక్షేమ కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొంటారు.ఇది దైవప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం యొక్క ఆశీర్వాద సూక్తి. ఆవిడ) ఆకలితో ఉన్నవారికి బట్టలకు భోజనం పెట్టనవసరం లేదని, రోగులకు బట్టలు ఇవ్వడం, దాహంతో ఉన్నవారికి నీరు పెట్టడం ఎంతో ఉదాత్తమైన కార్యమని, షేక్ రోమన్ సాహిబ్ లాగా ఇతర యువత కూడా సంక్షేమ కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని ఈ సందర్భంగా షేక్ రోమన్ మహ్మద్ ఖాసిం మహమ్మద్ సరాజ్ అల్దీన్ కాంగ్రెస్ నాయకుడు మక్సూద్ బాల్‌రాజ్ సీనియర్ కుమారుడు అర్జున్ తెలంగాణ సలీం మహ్మద్, ఇతర పాషావులు పాల్గొన్నారు.

# విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేద్దాం: పోకల

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

నల్లగొండ పార్లమెంట్ పరిధిలో చేపట్టిన విజయసంకల్పయాత్ర నేడు మన గరిడేపల్లి మండలానికి చేరుకున్న సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని భాజాపా జిల్లా ఉపాధ్యక్షులు, టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్ పోకల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర మంత్రి,బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ యాత్ర రేపు జరగబోయే పార్లమెంటు ఎన్నికకు గీటురాయిగా నిలవనుందన్నారు. సందర్భంగా మండల కేంద్రంలోని పైడిమర్రి ఫంక్షన్ హాల్ లో రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పోలిశెట్టి అంజయ్య , సుందరి రమేష్, మన్నెం మట్టారెడ్డి, రావుల ఆంజనేయులు, పులిచింతల నరేందర్ రెడ్డి, జానకిరామ్ రెడ్డి, మలికంటి శ్రీనివాస్ తదితరులున్నారు.



# ప్రాణ రక్షణే పరమావధి

## మానవసేవయే మాధవసేవ కేబీఎస్ బ్యాంక్ కొడంగల్ ఆధ్వర్యంలో అంబులెన్స్ పంపిణీ.

**కొడంగల్,అక్షిత ప్రతినిధి :**

ఎక్కడ ఎవరికి ఏ ఆపదొచ్చినా ఫోన్ చేసిన క్షణాల్లోనే కుయ్..కుయ్ అంటూ వచ్చే వాహనం 108 అంబులెన్స్. మనిషి ప్రాణాలు కాపాడడంలో ఆ వాహనం పాత్ర ఎంత ఉందో, అంతకు రెట్టింపు కేబీఎస్ బ్యాంకు వారి చొరవతో కొన ఊపిరితో కొట్టుమిట్టాడే వారికి వైద్య సేవలందిస్తూ, మెరుగైన వైద్యం కోసం మెరుపు వేగంతో దవాఖానకు చేర్చడంలో రథ సారథి.. ప్రాణ రక్షణే పరమావధి అప్రమత్తతతో విధులు. నిర్వహిస్తూ రోగుల పాలిట ఆపద్బాంధవు అంబులెన్స్ బుధవారం కొడంగల్ కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం లో కే బి ఎస్ బ్యాంక్ అంబులెన్స్ పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా కొడంగల్ (కెబి ఎస్ బ్యాంక్) కృష్ణ బీమా సమృద్ధి లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్ హైదరాబాద్ ఎండి దుర్గ ప్రసాద్ సీ జీ ఎం సత్యనారాయణ సి ఎఫ్ ఓ మురళీకృష్ణ కొడంగల్ బ్యాంక్ మేనేజర్ ఆర్ రాజేశ్వర్ రెడ్డి బ్యాంక్ సిబ్బంది. ఆధ్వర్యంలో. సామాజిక ఆరోగ్య కేంద్రం కొడంగల్ వారికి ప్రజల సేవలో భాగంగా అంబులెన్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కేబిఎస్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ కొడంగల్ బ్రాంచ్ టోటల్ 36 కోట్ల బిజినెస్ నడుపుతున్నామని ప్రజాసేవలో భాగంగా అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ ఎంతగానో సహాయపడుతుందని ముందుకు వచ్చి డొనేట్ చేయడం జరిగిందన్నారు.. మా బ్యాంకు సిబ్బందితో విధి నిర్వహణలో భాగంగా కొడంగల్ నియోజకవర్గం లోను అన్ని గ్రామాల్లోనూ డోర్ టు డోర్ సర్వీస్ చేస్తామని అన్నారు గోల్డ్ లోన్స్, లాకర్స్ ,డిపాజిట్స్, హౌసింగ్ లోన్స్, బిజినెస్ లోన్స్ డైరీ లోన్స్ బిజినెస్ చేస్తున్నాము అని అన్నారు. తదుపరి వైద్య ఆరోగ్య సూపర్డెంట్ చంద్రప్రియ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెబిఎస్ బ్యాంక్ వారి సిబ్బంది హాస్పిటల్కు వచ్చి అంబులెన్స్ డొనేట్ చేస్తామని అడిగినారు. ప్రజల సేవలో భాగంగా డొనేట్ చేయమని చెప్పడం జరిగింది వెంటనే కేబిఎస్ బ్యాంక్ కార్పొరేట్ సంస్థ







వెంటనే వారు ఆలోచించి పంపిణీ చేయడం జరిగింది ప్రతి హాస్పిటల్లోను అంబులెన్స్ అవసరం ఎంతగానో ఉందని అలాగే మేము మా సిబ్బంది తరపున మా హాస్పిటల్కు డొనేట్ చేసినందుకుగాను బ్యాంక్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతున్నాము అని అన్నారు.. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సూపర్డెంట్ డాక్టర్ చంద్రప్రియ పౌర సమాచార అధికారి డాక్టర్ వీణ సహాయ సమాచార అధికారి డాక్టర్ ఈ శివకుమారి వారి సిబ్బంది అలాగే కృష్ణ బీమా సమృద్ధి లోకల్ బ్యాంక్ కార్పొరేట్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ దుర్గ ప్రసాద్. సీ జీ ఎం సత్యనారాయణ సీ ఎఫ్ ఓ మురళీకృష్ణ. కొడంగల్ బ్రాంచ్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఇంట కాంగ్రెస్ పాలనలో సంతోషాలే...!

ఇచ్చిన మాట నిలబెట్టుకునే కాంగ్రెస్ ప్రభుత్వం....!!





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ఇచ్చిన ఆరు గ్యారంటీలో భాగంగాప్రతి ఇంట గ్యాస్ భారం తగ్గనుందని, ప్రతి ఇంటికి ఉచితంగా 200 యూనిట్లు కరెంటు సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని గోపాల్ నగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నగేష్ ,మాజీ ఉపసర్పంచ్ వద్ది ఎల్లయ్య అన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగంగా అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మి పథకం, ఆరోగ్య శ్రీ పథకం అమలు చేసిందన్నారు .మరో రెండు పథకాలు అమలు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. మహిళలకు ఉచితంగా ప్రయాణం కల్పించి వారి గుండెల్లో సంతోషాన్ని నింపిన రేవంత్ రెడ్డి నేడు వారి ఇంటిలో వెలుగులు నింపే పథకాలు ప్రారంభించారని అన్నారు. ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం, కేంద్ర బిజెపి ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచి పేదవాడి పై భారాన్ని వేసాయి అన్నారు. ఇది ప్రజా పాలన ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం కాబట్టి ప్రజల బాగోగులు తెలుసుకొని ప్రజల ఆర్థిక ఇబ్బందులు కలగకుండా ప్రజా పథకాలు అమలు చేస్తున్న ఏకైక కాంగ్రెస్ ప్రభుత్వమని తెలియజేశారు. త్వరలోనే రైతు రుణమాఫీ చేసి రైతుల గుండెల్లో కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందని అన్నారు.

# నూతన గృహప్రవేశంలో పాల్గొన్న జూపల్లి సత్యనారాయణ

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కూకట్ పల్లి డివిజన్ హనుమాన్ నగర్ లోని సీనియర్ బిఆర్ఎస్ నాయకులు మల్లేష్ యాదవ్ ఆహ్వానం మేరకు బుధవారం నూతన



గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కార్పోరేటర్ జూపల్లి సత్యనారాయణ. ఈ కార్యక్రమంలో హనుమాన్ నగర్ అధ్యక్షులు ఏం. విఠల్,సీనియర్ బిఆర్ఎస్ నాయకులు టీ.నర్సింలు,కాసిం యాదవ్,టైల్స్ శ్రీనివాస్,బి. విఠల్, ఎం.శ్రీనివాస్,మల్లికార్జున్,సతీష్ రామచంద్ర,కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ ను కలిసిన సీపీఐ నాయకులు

**చేర్యాల,ఫిబ్రవరి 28 అక్షిత ప్రతినిధి:**

జర్నలిస్టుల సమస్యలపై దశాబ్దాల కాలంగా అనేక పోరాటాలు చేస్తున్న టీ.యూ.డబ్ల్యూ.జే. ఐజేయూ జాతీయ అధ్యక్షులు కె. శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ గా నియామకం కావడం హర్షణీయమని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. బుధవారం హైదరాబాద్ లోని బషీర్ బగ్ ప్రెస్ క్లబ్ లో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరాడంబరుడు అయిన శ్రీనివాసరెడ్డి ప్రతీ జర్నలిస్టు పిలిస్తే పలికే వ్యక్తిత్వం కలిగిన నాయకుడని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలు శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో పరిష్కారమవుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఆయన నియామకానికి కృషి చేసిన ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి, కేబినెట్ మంత్రులుకు కృతజ్ఞతలు తెలిపారు.గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రిగా ఉన్న హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మీడియా అకాడమీ చైర్మన్ గా చేసిన అనుభవాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ గా శ్రీనివాస్ రెడ్డిని నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మద్దూరు మండల కార్యదర్శి జంగిలి యాదగిరి, డివిజన్ నాయకుడు వలబోజు నర్సింహా చారి, బండారి సిద్దయ్య, ఏఐవైఎఫ్ జిల్లా నాయకుడు రాళ్లబండి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



# సెంట్రల్ క్రైమ్ స్టేషన్ సందర్శించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

నేరాల డిటెక్షన్లో సెంట్రల్ క్రైమ్ స్టేషన్ మరింత సమర్ధవంతంగా పనిచేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. బుధవారం నగరంలోని సెంట్రల్ క్రైమ్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సందర్శించారు. ఈ సందర్భంగా నేరాలు దొంగతనాలు/దోపిడీలు మొదలైన వాటిని గుర్తించడంలో దర్యాప్తు అధికారులకు అందిస్తున్న సహాయాన్ని పాత నేరాస్థుల కదలికలకు సంబంధించి ముందస్తు సమాచార సేకరణలో పోలీసులు చూపిన పనితీరును స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నేరాల చేధనలో కీలకంగా పనిచేసే సెంట్రల్ క్రైమ్ స్టేషన్ ను పటిష్ట పరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రాపర్టీ రికవరీ పైన పోలీసులు దృష్టి పెట్టాలని సూచించారు. ఇటీవలి కాలంలో వివిధ రకాలైన నేరాల అదుపునకుఅందుబాటులో వున్న ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం ద్వారా సత్ఫలితాలు వస్తున్నాయని పెర్కొన్నారు.



# ఇంటర్ మీడియట్ పరీక్షల సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్....







**జనగామ, అక్షిత ప్రతినిధి:**

బుధవారం రోజు నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షల సరళని జనగామ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ రిజ్వాన్ భాషా షేక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజు నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు జిల్లాలో పకడ్బందీగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, జిల్లాలో మొత్తం (18) పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం కలిపి (9140) మంది విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని,పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో పరీక్షలు వ్రాయుటకు పరీక్షా కేంద్రాలలో విద్యుత్, త్రాగునీరు, మరుగుదొడ్లు, హెల్త్ క్యాంపులు, ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. స్క్రైబ్ విధానం ద్వారా పరీక్ష రాసే విద్యార్థినికి అందించిన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నాడు. పరీక్షల సమయంలో విద్యార్థిని, విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడి లకు గురి కాకుండా ఉండేందుకు టెలి మానస్ అనే (14416) టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసినట్లు అందులో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ నిపుణులు అందుబాటులో ఉంటారని ఏదైనా సమస్యలు, సందేహాలు ఉంటే కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని అన్నారు. ఈ తనిఖీల్లో ఆయన వెంట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి భైరి శ్రీనివాస్, సెంటర్ ఇన్చార్జి సిపిఓ ఇస్మాయిల్, కళాశాల ప్రిన్సిపల్ ఉన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

బుధవారం రోజు జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల నారాయణపూర్ లో స్వయం పరిపాలన దినోత్సవం అత్యంత ఘనంగా జరిగింది. ఈ రోజు ప్రధానోపాధ్యాయురాలిగా పాకాల రాము, జిల్లా విద్యాధికారిగా జంగిటి ప్రణీత, వ్యవహరించారు. అనంతరం జరిగిన సమావేశానికి పాఠశాల హెచ్ఎం చంద్రశేఖర్ రావు అధ్యక్షత వహించగా.... ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక వ్యక్తి జీవితంలో... హైస్కూల్ విద్య ఎంతో అపురూపమైనది అని అన్నారు.. అలాగే ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం లో విద్యార్థులు పాల్గొనడం ఒక అమూల్యమైన అవకాశం అని ఆయన అన్నారు.... బోధించడం అంటే బాధించడం కాదని... ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులుగా మధుమోహాన్ , జాహ్నవి ,సాయికిరణ్ ,రక్షిత ,భవిష్య ,మౌనిక, శివకుమార్, సంధ్య, లక్ష్మణ్ , ..పీఈటీ గా కొండం భరత్, ఆఫీస్ సబార్డినేట్ గా కాంద్రాజు ప్రణయ్, వ్యవహరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జీవనకుమారి ,మాధవి ,కృష్ణకళ ,అదేశ్ ..తదితరులు పాల్గొన్నారు...

# గ్యాస్ సిలిండర్ గ్యారెంటీ అమలులో నిబంధనలు సడలించాలి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీలలో ఒకటైన 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ గ్యారెంటీ అమలులో ప్రభుత్వం పెట్టిన నిబంధనలను సడలించాలని ప్రభుత్వానికి ప్రజా వేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునాహరి శేషు విజ్ఞప్తి చేసినారు. మహిళ పేరుపైన గ్యాస్ కనెక్షన్ ఉండాలనే నిబంధన పెట్టడం వలన లక్షలాదిమంది ఈ గ్యారెంటీ ద్వారా లబ్ధి పొందలేకపోతున్నారు కాబట్టి ఈ నిబంధన ఎత్తివేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం ఈ నిబంధన వలన గ్యారెంటీ యొక్క లక్ష్యాలు ఉద్దేశాలు దెబ్బతింటున్నాయి కాబట్టి ఈ నిబంధన ఎత్తివేయాలని అభిప్రాయబడినారు తెలంగాణ రాష్ట్రంలో ఒక కోటి 24 లక్షల ఎల్ పి జి గ్యాస్ కనెక్షన్స్ ఉంటే ఈ గ్యారెంటీ ద్వారా కేవలం 40 లక్షల మంది మాత్రమే లబ్ధి పొందబోతున్నారు కాబట్టి గ్యాస్ కనెక్షన్ ఎవరి పేరు పైన ఉన్నా ఆహార భద్రత కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఈ గ్యారెంటీ వర్తింపచేయాలని అభిప్రాయపడినారు. ఈ కార్యక్రమంలో డా, ఏర్రబొజ్జు రమేష్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:**

స్వపరిపాలన దినోత్సవంను జిల్లా కేంద్రంలోని మోంటిస్సోరి ఉన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రణబోతు రవీందర్ రెడ్డి- సుజిత గార్లు మాట్లాడుతూ ఈ కార్యక్రమం నిర్వహించడం వలన విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీయుటకు దోహదపడుతుందని తెలిపారు. ఈ స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు ప్రిన్సిపల్ గా విజయ్, కరస్పాండెంట్ గా శివకుమార్, ఎం.ఇ.ఓ గా సహానా ఎం.ఆర్వో గా రజనీకుమారి, ఆర్డీవో గా ఇందూ, డి.ఇ.ఓ గా నాజియా, జాయింట్ కలెక్టర్ గా ముస్కాన్, కలెక్టర్ గా శ్రేయా, డిసియంస్ చైర్మన్ గా మణితేజ, బీ ఆర్.ఎస్.ఎం.ఎల్.ఎ గా రాజేష్, కాంగ్రెస్. ఎం.ఎల్.ఎ గా భావన, కాంగ్రెస్.ఎం .ఎల్.ఎగా చందు,ఎం.పి గా సిద్దు,ఎంపీ గా యశ్వంత్ రెడ్డి,ఆర్జేడి గా సుర్యా, ఆరోగ్య శాఖ మంత్రిగా మానస, వ్యవసాయ శాఖామంత్రిగా అక్షయ, విద్యాశాఖ మంత్రి గా కీర్తి, హోంమంత్రి గా నేహ , డిప్యూటీ సీఎం గా స్ఫూర్తి, సీయం గా అఖిల్, పి.యం గా దీపక్, గవర్నర్ గా ప్రవీణ్ రాష్ట్రపతి గా అర్జున్ వీరితో పాటు ఉపాధ్యాయిని , ఉపాధ్యాయులుగా మరియు నాన్ టీచింగ్ సిబ్బందిగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయబృందం సుధాకర్ రెడ్డి, సాగర్, వెంకటేశ్వర్లు, భాస్కర్, దేవేందర్, వెంకటేశ్వర్లు, వెంకన్న ,చంద్రకళ, రాజశ్రీ, ఉషా, స్రవంతి, జానకి, సృజన,శ్వేత, సునిత, ఇందిరా,సుమ, కళ్యాణి,సుమలత లక్ష్మీ ,బేబీ,ప్రమీల, స్వర్ణలత, వర్ష,సతదితరులు పాల్గొన్నారు.




# మానవజాతి పురోగతికి మూలం విజ్ఞానశాస్త్రం. కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

కొత్తవాడ లోని శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకుని సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమార్ ముజ్యతిధి గా హాజరై సైన్స్ ఫెయిర్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రసాంకేతిక అంశాల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. అనంతరం ప్రిన్సిపల్ సీమ మాట్లాడుతూ సైన్స్.. మన దైనందిన జీవితంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఆధునిక ప్రపంచంలో సైన్స్ లేని జీవితాన్ని మనం ఊహించలేమన్నారు. ఈ ప్రపంచాన్ని శాసిస్తున్నది.. నడిపిస్తున్నది.. సైన్స్ మాత్రమేనన్న విషయం అందరికీ తెలిసిందే. భారత శాస్త్రవేత్త సీవీ రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ కనుగొన్నారు. ఆ రోజును పురస్కరించుకొని దేశంలో జాతీయ సైన్స్ దినోత్సవంగా నిర్వహించు కుంటామనీ అన్నారు. ఈ కార్యక్రమములో ఛైర్మెన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, ఏజీఎం రాజేశ్వర్ రెడ్డి,కో ఆర్డినేటర్లు మహేష్,శ్రీహరి సుష్మిత,ఇన్చార్జి జయశ్రీ,డీన్ రాజు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# విశ్వకర్మ పథకం పై ప్రజలకు అవగాహన పెంచాలి

## దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి.

## జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు

**సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:**

విశ్వకర్మ పథకం నిరంతర ప్రక్రియ అని ఆ దిశగా గ్రామీణ, మున్సిపాల్టీ లలో ప్రజలను చేతన్యం పర్చి వారి ఆర్థిక బలోపేతనికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో విశ్వకర్మ పథకం పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకాన్ని గ్రామీణ, మిన్సిపాలిటీలలో ఎక్కువగా తీసుకెళ్లాలని అన్నారు. ఈ పథకం ఆవశ్యకతపై ప్రజలలో అవగాహన ఎక్కువ కల్పించాలని అన్నారు. జిల్లాలో గ్రామీణ, పట్టణాలలో కలిపి ఇప్పటివరకు 5190 దరఖాస్తు లు అందాయని, ముఖ్యంగా ఏ కులస్తులైన చేతి వృత్తి లపై జీవిస్తున్నవారు అర్హులని అన్నారు.గ్రామ, మున్సిపాల్టీ స్టేజి 1 లో 1451 దరఖాస్తులు పరిశీలన చేయటం జరిగిందని అట్టి దరఖాస్తులు జిల్లా స్టాయి సెకండ్ స్టేజికి పంపించటం జరిగిందని తదుపరి జిల్లా నుండి రాష్ట్ర స్థాయి స్టేజి 3 కి 936 దరఖాస్తులు పంపించటం జరిగిందని రాష్ట్ర స్టాయి లో 737 దరఖాస్తు లు ఆమోదం పొందాయని అన్నారు. జిల్లాలో గ్రామీణ, మున్సిపాల్టీ లో మిగిలిన దరఖాస్తులు త్వరగా పరిశీలన చేసి తదుపరి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేచించారు. ఈ సమావేశం లో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ టి సీతారాం, సహాయ సంచాలకులు (హైదరాబాద్ ) శ్రీనివాసరావు, డి.పి.ఓ.సురేష్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిజెహెచ్ పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా చందు

**వేములపల్లి అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నల్లగొండ జిల్లా, మిర్యాలగూడ నియోజకవర్గం, వేములపల్లి మండలం, కామేపల్లి గ్రామానికి చెందిన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి యువ నాయకుడు నిడుగొండ రామచంద్రు నియమితులైయ్యారు. ఈ మేరకు బేడబుడగజంగం హక్కులపోరాటసమితి వ్యవస్థాపక అధ్యక్షులుసిరిగిరి మన్నెం,చైర్మన్ గగనం శ్రీనివాసులు,వ్యవస్థాపక అధ్యక్షులు గగనం మంతప్ప, లు రామచంద్రు-చందు కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బి జె హెచ్ పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రామచంద్రు-చందు మాట్లాడుతూ తనపై నమ్మకంతో బిజెహెచ్ పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించిన బిజెహెచ్ పిఎస్ రాష్ట్ర,నాయకులకు సహకరించిన జిల్లా నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలుతెలిపారు. బిజెహెచ్ పిఎస్ ను బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా పలువురు నిడుగొండ రామచంద్రు కు శుభాకాంక్షలు తెలియజేసి భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొంది బేడ బుడగ జంగం ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఆకాంక్షించారు.

# అంతక్రియల్లో పాల్గొన్న జనగామ ఎమ్మెల్యే పల్లా

చేర్యాల,ఫిబ్రవరి 28 అక్షిత ప్రతినిధి: సిద్దిపేట జిల్లాచేర్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి శ్రీధర్ రెడ్డి మాతృమూర్తి పీర్లపల్లి లక్ష్మి (92) మంగళవారం అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి వెంటనే మృతురాలి స్వగ్రామమైన సిద్దిపేట జిల్లా బక్రీ చేర్యాల్ గ్రామానికి బుధవారం చేరుకున్నారు. మృతురాలి లక్ష్మి భౌతికకాయం పై పూల మాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యుల ను ఓదార్చారు. అనంతరం చేర్యాల బిఆర్ఎస్ నాయకులతో కలిసి అంతక్రియల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట ఉన్న వారిలో చేర్యాల పట్టణ అధ్యక్షులు ముత్యాల నాగేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్ మంగోల్ చంటి, నాయకులు పి వెంకట్ రెడ్డి, పశ్చిమండ్ల సిద్ధిరాములు తదితరులు ఉన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ డే దినోత్సవం





**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:-**

అడవిదేవులపల్లి మండల కేంద్రం లోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నాడు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల విద్యార్థులు తయారు చేసిన వైజ్ఞానిక నమూనాలను ప్రదర్శించారు. అనంతరం సీవీ రామన్ చిత్రపటానికి హెచ్ఎం మహమ్మద్ అబ్బాస్ అలీ ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సీవీ రామన్ గొప్పదనాన్ని విద్యార్థులకు వివరించారు. ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ అబ్బాస్ అలీమాట్లాడుతూ సైన్స్‌ను ప్రపంచానికి చాటిన మహనీయుడు డాక్టర్ సీవీ రామన్ అనిఅన్నారు. మానవ జీవితంలో ప్రతిదీ సైన్సు తో ముడిపడి ఉందని సైన్స్ పట్ల అవగాహన పెంచుకుని కొద్దిగా శ్రమిస్తే ఉన్నత శిఖరాలకు చేరడం విద్యార్థులకు సులువైన పని అని అన్నారు. సైన్స్ డే సందర్భంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు పోటీలతో పాటు లోకాస్ట్ నో కాస్ట్ మెటీరియల్ తో వివిధ ప్రయోగాలు తయారీ వాటి వివరణ అంశాలలో విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు. కార్యక్రమాలను సైన్స్ ఉపాధ్యాయులు మునీశ్వరి, అంకిరెడ్డి, చంద్రకళ,శ్రీనివాసరావు లు పోటీలు నిర్వహించినారు. ఎగ్జిబిట్ ప్రదర్శనలో బ్రహ్మం, సన్నాయిల వేణు ప్రసాద్,సిద్దార్థ్ లు బహుమతులుసాధించగా,క్విజ్ పోటీలో ప్రథమ బహుమతి రూప టీం ద్వితీయ బహుమతి జాషువా టీం, డ్రాయింగ్ పోటీలో సన్నాయిల వేణు ప్రసాద్,బ్రహ్మం,మైథిలి వ్యాసరచన పోటీ లో ఈశ్వరి,సైదులు సాధించినారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కవిత, ప్రవీణ,సురేష్ కుమార్, శోభ,పార్వతి, వాజిద్ అలీ,శేఖర్ రెడ్డి, సోమలి ంగం, సహదేవ,హిమబిందు,లలిత, నీలియా, శ్రీనయ్య, సైదా, సురేఖ మొదలైన వారు పాల్గొన్నారు.

# రావులపెంటలో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం

**వేములపల్లి, అక్షిత ప్రతినిధి:**

నోబెల్ బహుమతి గ్రహీత చంద్రశేఖర వెంకటరామన్ (సివి రామన్) కు రామన్ ఎఫెక్ట్ ను ప్రకటించిన ఫిబ్రవరి28జాతీయ సైన్స్ దినోత్సవాన్ని బుధవారం మండలంలోని రావులపెంట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సివి రామన్ చిత్రపటానికిపూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలనునిర్వహించగా విద్యార్థులు సైన్స్ బొమ్మ లతో కూడిన ముగ్గులు వేయడంతోపాటు ప్రయోగాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థిగా తాను అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకోవడం కోసం అతి చిన్న వయసులోనే శాస్త్ర విజ్ఞానం పై అవగాహన ఏర్పాటు చేసుకొని ప్రయోగాలు చేసి ప్రపంచం గర్వించదగిన శాస్త్రవేత్తగా సివి రామన్ పేరు గాంచారన్నారు. విద్యార్థులుతాము అనుకున్న రంగంలో కృషిచేసి ఉన్నత పౌరులుగా ఎదగాలన్నారు. విద్యార్థుల చేత ప్రయోగాలు చేయించి, బొమ్మలు వేయడానికి ప్రోత్సహించిన సైన్స్ ఉపాధ్యాయులందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపా ధ్యాయులు ఏలేటి వినోద్ కుమార్, మైనం కృష్ణయ్య, లగిశెట్టి చైతన్య లత, ఉపాధ్యాయులు పెద్దిరెడ్డి అమరేం దర్ రెడ్డి, నల్ల మేకల వెంకయ్య, గుడిపాటి కోటయ్య, చాడ విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు సందర్భంగా

## ఎగ్జామ్స్ సెంటర్ల వద్ద విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు వెళ్ళుచున్న చిత్రాలు మరియు ఎగ్జామ్ సెంటర్లో

## డి ఐ ఓ కృష్ణయ్య పరిశీలిస్తున్న చిత్రాలు

సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:

